# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 10, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు


## కాళేశ్వరం దేవాలయంలో మహా కుంభాభిషేకంలో పాల్గొన్న మంత్రులు



16లో.. మంత్రులు శ్రీధర్ బాబు, కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్ గౌడ్

## చత్తీస్‌ఘడ్-మహారాష్ట్ర సరిహద్దుల్లో..
# భారీ ఎన్‌కౌంటర్..



2 లో..

- 31మంది మావోయిస్టులు మృతి
- ఇద్దరు జవాన్లు మృతి
- మరో ఇద్దరి గాయాలు..
- పరిస్థితి విషమం
- ఇంద్రావతి నేషనల్ పార్క్ ఏరియాలో ఘటన
- చత్తీస్‌గఢ్ మహారాష్ట్ర భద్రతా బలగాల జాయింట్ ఆపరేషన్
- ఈఏడాదిలో ఇప్పటి వరకు 80 మంది మృత్యువాత
- మృతుల్లో అగ్రనేతలు..?

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య పాలనకు అభివృద్ధిలో అడుగడుగున విప్లవ పార్టీలు ఆటంకంగా మారుతున్నాయని, సంకల్పించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత రెండు సంవత్సరాలుగా దక్షిణ భారతంలోని చత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, జార్ఖండ్ రాష్ట్రాలలో మావోయిస్టుల కదలికలపై ప్రత్యేకదృష్టి సారించి, విప్లవ పార్టీలను కూకటి వేళ్లతో 2026 మార్చికల్ల పేకులించి, మావోయిస్టు రహిత దేశంగా మారుస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆయా రాష్ట్రాల ముఖ్యమం త్రులు, పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించినట్లుగానే నిత్యం ఎదో ఒక చోట పోలీసులకు, మావోయిస్టు దళాలకు జరుగుతున్న ఎదురుకాల్పుల్లో ఇప్పటికి 300కు పైగానే మావోయిస్టులు మృతిచెందాయని గణంకాలు వెల్లడిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా, ఆదివారం ఉదయం చత్తీస్‌ఘడ్ బీజాపూర్, నారాయణపూర్ జిల్లా మహారాష్ట్ర సరిహద్దుల్లోని పర్శేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంద్రావతి నేషనల్ పార్కు దండకారణ్యంలో అపరేషన్ కగార్ సెర్చ్‌లో భాగంగా డిఆర్జి, ఎస్‌టిఎఫ్, కొబ్రా, బస్తర్ ఫైటర్స్ స్పెషల్ పార్టీ బలగాలు గాలింపు చర్యలు కొనసాగిస్తుండగా, పోలీసులకు, మావోయిస్టులు తరాస పడడడంతో, ఇరువర్గాల మధ్య హోరాహోరిగా గంటల తరబడి కాల్పులు జరుగుతున్నాయని

## ఘనంగా బీర్పూర్ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి
# కళ్యాణోత్సవం



16లో..

హాజరైన ఎమ్మెల్సీ కవిత, ఎల్.రమణ, మాజీ జెడ్పి చైర్పర్సన్ దావ వసంత

**ప్రభాతవార్త బీర్పూర్:** జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని అతిపెద్ద పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రోజు స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా ఘనంగా జరిగింది.

## నేడు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా
# నరేందర్ రెడ్డి నామినేషన్



### కలెక్టరేట్ వరకు కాంగ్రెస్ శ్రేణుల భారీ ర్యాలీ

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి కరీంనగర్,మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి నేడు(సోమవారం)నామినేషన్ వేయనున్నారు. సోమవారం ఉదయం 10:30 గంటలకు కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కాలేజి గ్రౌండ్ నుండి కలెక్టర్ వరకు భారీ ర్యాలీ గా వెళ్ళి నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో నాలుగు జిల్లాల ఇంచార్జి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ జూపల్లి కృష్ణారావు, దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు , ఎమ్మెల్యేలు ...

2 లో...




# చత్తీస్‌ఘడ్-మహారాష్ట్ర సరిహద్దుల్లో.. భారీ ఎన్‌కౌంటర్..

మొదటి పేజీ తరువాయి..

ఈ కాల్పుల్లో అప్పటికే 31మంది మావోయిస్టులతోపాటు, ఇద్దరు జవాన్లు మృతి చెందగా, మరో ఇద్దరు జవాన్లు తీవ్రంగా గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించినట్లు బస్తర్ ఐజి సుందర్ రాజన్, ఎస్పి చంద్రకాంత్ గోవర్ధ విలేకరులకు తెలిపారు. ఇంకా మధ్యాహ్నం 2గంటల వరకు కాల్పులు ఇరు వర్గాల మధ్య కొనసాగుతున్నట్లు పోలీసు వర్గాల వెల్లడిస్తున్నారు. మృతి చెందిన వారి నుండి ఆధునాతన ఆయుధాలు, ఆటోమెటేడ్ ఆయుధాలు, ఎకె 47, ఎస్ఎల్ఆర్, ఇతర మందు గుండు సామాగ్రి, కిట్ బ్యాగులు, లభ్యమైనట్లు పోలీసులు వెల్లడించారు. ఛత్తీస్ ఘడ్ లో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందిన 31 మంది మావోయిస్టులలో తెలంగాణ మావోయిస్టు రాష్ట్ర కమిటీ కి చెందిన బండి ప్రకాష్, ఆరెల్లి భాస్కర్ లు ఉన్నట్లు తెలుస్తుంది. మృతి చెందిన ఈ అగ్ర నేతలు అదిలాబాద్ బెల్లంపల్లి ప్రాంతానికి చెందిన వస్తువులుగా తెలుస్తుంది. రాష్ట్ర కమిటీలో ఉన్న ఆరు గురు అగ్ర నేతలలో ఇద్దరు మృతి చెందడంతో ఇంకా నలుగురు మిగిలి ఉన్నారు. చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో బీజాపూర్ ప్రాంతంలో రెండు రోజుల క్రితం మావోయిస్టులు ఒక గ్రామ సర్పంచ్ ఇంట్లోకి దూరి, ఇన్ఫార్మర్‌గా వ్యవహరిస్తున్నావంటూ అతని తల నరికి చంపివేసారు. దీనితో అప్రమత్తమైన పోలీసు బలగాలు ముమ్మర సెర్చ్ ఆపరేషన్ చేపట్టినట్లు తెలుస్తుంది. దండకారణ్యంలో మావోయిస్టు బలగాల కదలికలను ఇంటలిజెన్స్ వర్గాలు శాస్త్ర, సాంకేతిక వర్గాలతో కూడుకున్న డ్రోన్ కెమెరాలతో అర్ధరాత్రి వేళ దండకారణ్యంలో, వారి కదలికలను గుర్తిస్తున్నట్లు దీనికి తోడు దండకారణ్యంలో ఏర్పాటు చేసుకున్న బేస్ క్యాంపుల సహకారంతో అక్కడి ప్రజలు అందిస్తున్న సమాచారంతో, పోలీసు బలగాలు ఎటు ముందుకు వెళ్లిన వేల సంఖ్యలో ఆ ప్రాంతాన్ని దిగ్బంధం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఆదివాసీ గూడాలలో ఇంత కాలంగా మావోయిస్టులలో మిలిషన్లుగా పనిచేసి వారికి సహకరించిన ఆ ప్రాంత నిరుద్యోగ యువతి, యువకులకు అక్కడి పోలీసు శాఖ ప్రత్యేక శిక్షణ ఇచ్చి, వారిని దండకారణ్యంలో వదిలివేయడంతో, నక్సల్స్ వారి అవసరాల కోసం ఏ వైపుగా అడుగులు వేస్తారు అన్న సమాచారం పోలీసు అధికారులకు అందుతుండడంతో, చత్తీస్‌ఘడ్ దండకారణ్యంలోని మావోయిస్టుల కదలికల నీడలు వారికి యమపాశాలుగా చుట్టుకుంటున్నాయి. దీనితో మావోయిస్టులు పెద్ద సంఖ్యలో ఉన్న పోలీసు బలగాలతో పోరాడాలేక ఎదురుకాల్పుల్లో అసువుల బాస్తున్నారని ఆదివాసీ ప్రాంతాల ప్రజలు వాపోతున్నారు. ఆదివారం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు నాయకత్వంలోని పెద్దలు, మరికొంత మంది మహిళా ఉన్నట్లు తెలుస్తుంది. పోలీసు అధికారులు స్వాధీనం చేసుకున్న మావోయిస్టుల మృతదేహాల గుర్తింపులో తలమునకలై ఉన్నారు. మృతి చెందిన పోలీసులతో పాటు అన్ని వివరాలు తదుపరి తెలియజేస్తామని బస్తర్ ఐజి సుందర్ రాజన్ వెల్లడించారు.

## విద్యార్థులకు వైద్య ఆరోగ్య శిబిరం

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కేశవపురంలో గల శ్రీ విద్యారణ్య ఆవాస గురుకుల విద్యాలయంలో ఆదివారం జమ్మికుంట పట్టణంలోని వైద్య బృందం విద్యార్థులకు వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. వైద్య



బృందం విద్యార్థులకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా వైద్య బృందం విద్యార్థులు ఆరోగ్య రక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై తగిన సూచనలు, సలహాలు ఇచ్చి అవగాహన కల్పించారు. విద్యార్థులు వ్యాధుల బారిన పడకుండా వ్యక్తిగత పరిశుభ్రత తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఆవాస పాఠశాల సమితి అధ్యక్షులు ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ చిట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చొరవతో వైద్య బృందం పాల్గొని విద్యార్థులకు వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించినందుకు పాఠశాల తరపున వైద్య బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినట్లు పాఠశాల ప్రధానాచార్యులు పోల్సాని సుధాకర్ రావు తెలిపారు.

## నేడు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నరేందర్ రెడ్డి నామినేషన్

మొదటి పేజీ తరువాయి..



ఎమ్మెల్సీలు ,గ్రంథాలయ సంస్థల అధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీలు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, అనుబంధ సంఘాల అధ్యక్షుడు, ఈ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొననున్నారు. పట్టభద్రుల నియోజకవర్గంలో ఉన్న నాలుగు జిల్లాలో నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ముఖ్య నేతలు పాల్గొని విజయవంతం చేయాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.

## కుంభాభిషేక కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ హర్షం..

**కాళేశ్వరం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :**

శ్రీ కాళేశ్వరముక్తేశ్వర స్వామి దేవస్థానంలో మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించిన మహా కుంభాభిషేక కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించడం పట్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హర్షం వ్యక్తం చేశారు. ఈ మహోత్సవాల్లో భాగస్వాములైన అన్ని శాఖల జిల్లా అధికారులను, సిబ్బందిని, ఎంతో విశిష్టత ప్రాధాన్యత ఉన్న మహోత్సవానికి విస్తృత ప్రచారం కల్పించిన పాత్రికేయులకు, జిల్లా యంత్రాంగం సలహాలు, సూచనలు పాటిస్తూ సహకరించిన భక్తులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ మహా కుంభాభిషేక వేడుకలు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించబడినట్టు ఆయన తెలిపారు. కార్యక్రమ విజయానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించారని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల భద్రత, సౌకర్యాలను పర్యవేక్షిస్తూ సజావుగా నిర్వహించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియచేశారు.



## గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలి.

### గెలిపించి అభివృద్ధిని చూడాలి:మంత్రి సీతక్క

**గోవిందరావుపేట, ప్రభాతవార్త :**

గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని, గెలిపించి అభివృద్ధిని చూడాలని మంత్రి సీతక్క ఆదివారం అన్నారు. పి.ఎస్.ఆర్. గార్డెన్స్ యందు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క గారు విచ్చేసి కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క కార్యకర్త సమన్వయంతో పని చేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి అని అన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలందరూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. అలాగే ముఖ్యమంత్రి రేవంతరెడ్డి పేదల అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. అలాగే ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఖచ్చితంగా అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రైతును రాజును చేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిందని, సన్న ధాన్యం పండించిన రైతన్నల ఖాతాల్లో 500 రూపాయల బోనస్ అందించింది అని, జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా రైతు భరోసా ద్వారా రైతులకు పెట్టుబడి సాయంగా సంవత్సరానికి 12000/ రూపాయల చొప్పున అందిస్తుంది అని అన్నారు. అలాగే నేను మంత్రి అయిన నాటి నుండి ఇప్పటి వరకు ములుగు నియోజకవర్గంలో సుమారు 30 కోట్ల సీడీఎఫ్ నిధులతో దళిత, గిరిజన వాడల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు కల్వర్లులు మంజూరు చెయ్యడం జరిగిందని, అదే విధంగా ములుగు నూతన బస్టాండ్, ఏటూరునాగారంలో బస్ డిపోకు నిధులు మంజూరు చేయించడం జరిగిందని, అలాగే 80 కోట్ల రూపాయలతో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం జరిగిందని, అలాగే పంచాయితీరాజ్ శాఖ నుండి బిటి రోడ్లకు సుమారుగా 310 కోట్ల రూపాయలు కేటాయించి పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఇలా అనేక రకాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది అని నాయకులకు కార్యకర్తలకు మధ్యలో విభేదాలుంటే నా దృష్టికి తీసుకురావాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల మధ్యలో ఉండాలి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల మధ్యలోకి తీసుకెళ్లాలి, మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలకు అందుబాటులో ఉండాలి. ప్రతి గ్రామంలో ఉండే చిన్న చిన్న సమస్యలను కూర్చొని మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి అని, ఎక్కడా కూడా పార్టీ గురించి వ్యతిరేకంగా మాట్లాడకూడదు పార్టీ కోసం పనిచేసిన వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాం అని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తుండటంతో బీఆర్ఎస్ నేతలు అక్కసుతో కావాలని కాంగ్రెస్ పార్టీని బద్నాం చేయాలని చూస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు మల్లాది రాంరెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, ఎస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, గోవిందరావుపేట మండల సహకార సంఘం అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్ గార్లతో పాటుగా పాటు కాంగ్రెస్ పార్టీ గోవిందరావుపేట మండల రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో బిజెపి విజయం పట్ల సంబరాలు

**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:**

వేములవాడ అర్బన్ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో



భారతీయ జనతా పార్టీ విజయం సాధించిన సందర్భంగా నంది కమాన్ వద్ద టపాసులు కాల్చి, మిఠాయిలు పంచి ఘనంగా విజయోత్సవ సంబరాలు చేసుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు లింగంపల్లి శంకర్, ఏరెడ్డి రాజిరెడ్డి, గోనె భాస్కర్, చంద్రగిరి ప్రశాంత్, సంతోష్ యాదవ్, ఎరుగోక్కుల రమేష్, చల్ల నర్సయ్య, శ్రీధర్, గంట మహేష్, శ్రీనివాస్ రెడ్డి, తిప్పారవేని రాజు, ఎర్రం లక్ష్మీనర్సు, నర్సింగోజు శంకర్, అంజన్న యాదవ్, పోచంపల్లి భాను, సోలంకి అరవింద్, మధు, ప్రశాంత్, మహేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు గ్రామాల్లో కమిటీలు ఏకగ్రీవం

### -- ఘన్ముకులలో పోటీ...

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలంలో ఆదివారం మామిడాల పల్లి, గంగారం, బొంతుపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ గ్రామ కమిటీ లు ఏకగ్రీవం కాగా, ఘన్ముక్కుల గ్రామంలో గాజుల శ్రీనివాస్, కట్కూరి ఉపేందర్ రెడ్డి మధ్య పోటీ ఉన్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రఘు పాల్ రెడ్డి, పరిశీలకులు సొహెబ్ హుస్సేన్, భగవాన్ రెడ్డి, గంగా డి తిరుపతి రెడ్డి, చిన్నాల ఐలయ్యలు తెలిపారు. మామిడాల పల్లి గ్రామ శాఖ అధ్యక్షునిగా మంతెన లక్ష్మీ నారాయణ, ప్రధాన కార్యదర్శి గా శీలం తిరుపతి రెడ్డి, గంగారం అధ్యక్షునిగా గూడేపు కోమల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గా పొన్నాల శ్రీనివాస్, అదే విధంగా బొంతుపల్లి అధ్యక్షునిగా జున్నూతుల కోమల్ రెడ్డి, చొప్పరి రమేష్ లు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారని తెలిపారు.



# తల్లిదండ్రులను పోషించని కొడుకులకు కౌన్సిలింగ్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :



కన్న తల్లి,దండ్రులను పోషించక నిరాధరిస్తున్న కొడుకులు ,కూతుర్లకు,వారి కోడళ్లకు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతి నిధులు కౌన్సిలింగ్ చేయడంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ, బాగోగులు చేసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రం కు ఆ కొడుకులు, కూతుర్లను,కోడళ్లను ఆ వృద్ధ తల్లిదండ్రుల అభ్యర్థన పై పిలిపించి వయోవృద్ధుల చట్టం పై అవగాహన కల్పించారు. తల్లిదండ్రులను పోషించక నిరాదరణకు గురిచేస్తే ట్రిబ్యునల్ అధికారి అయిన ఆర్డీవో 6 మాసాలకు పైగా జైలు శిక్ష,జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని,మాయ మాటలతో,బెదిరింపులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్ కు ఉందని కౌన్సిలింగ్ చేశారు. జిల్లా కేంద్రానికి చెందిన కొరటాల నర్సయ్య, శాంతమ్మ అనే వృద్ధ తల్లిదండ్రులను ఆమె పెద్ద కుమారుడు ,పెద్ద కోడలు,చిన్న కొడుకు,చిన్న కోడలు పోషించక వేధింపులకి గురి చేస్తున్నారని ,వరంగల్ జిల్లా కేంద్రానికి చెంది జగిత్యాల పట్టణంలో అద్దెకు ఉంటున్న వృద్ధ తల్లిదండ్రులు తరిమెట్ల గంగారాం, వరమ్మ లను జగిత్యాల లోనే చిరు వ్యాపారాలు చేసుకుంటున్న ఇద్దరు కుమారులు,కోడళ్ల నిరాదరిస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని , జిల్లా కేంద్రానికే చెందిన గుమ్మర్యాల వీరయ్య,,రత్నమ్మల ను వారి ఇద్దరు కూతుళ్లకు సమానంగా ఆస్తులు పంచి ఇచ్చినప్పటికీ పోషించడం లేదనే కారణంగా,నిజామాబాద్ జిల్లాకు చెంది జగిత్యాల పట్టణములో ఒక ప్రభుత్వ శాఖలో ఉద్యోగం చేస్తున్న కొడుకు తమను పోషించడం లేదని బొమ్మనాతి హన్మంతరావు,కౌసల్య అనే వృద్ధ తల్లిదండ్రులు సీనియర్ సిటీజేన్స్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ వద్దకు వచ్చి తమ గోడు వినిపించారు. వారి ఫిర్యాదుల మేరకు సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ప్రతినిధులు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు ఆ కనికరం లేని కొడుకులు,కోడళ్లకు ,కూతుర్లకు ఆదివారం కౌన్సెలింగ్ ఇవ్వడం తో వారు ఆ తల్లిదండ్రులను పోషిస్తామని, లేకుంటే తమపై చట్ట ప్రకారము ట్రిబ్యునల్ చైర్మన్ అయిన ఆర్డీవో కు కేసు దాఖలు చర్యలు తీసుకోవాలని స్టాంపు పేపర్ల పై ఒప్పంద పత్రాలు రాసిచ్చారు..ఈ కౌన్సి లింగ్ లో సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం, వెల్ముల ప్రకాష్ రావు,కరుణ,విజయ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### అక్రమంగా తరలిస్తున్న పిడిఎఫ్ బియ్యం పట్టివేత

మంథని ప్రభాతవార్త:



మంథని మండలంలోని నాగారం గ్రామ శివారులో అక్రమంగా తరలిస్తున్న పిడిఎఫ్ బియ్యాన్ని రవాణా చేస్తున్నారని అందించిన సమాచారం మేరకు మంథని పోలీస్ సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ నాగారం గ్రామ శివారు వద్ద వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా అనుమానస్పందంగా వస్తున్నటువంటి అప్పి ఆటో ట్రాలీ ఏపీ 20 వై 7659 నెంబర్ గల ఆటో ట్రాలీని తనిఖీ చేయగా అందులో ప్రజా పంపిణీ బియ్యం 20 ప్లాస్టిక్ సంచులు 9 క్వింటాళ్ల పిడిఎఫ్ బియ్యాన్ని ఎటువంటి అనుమతులు లేకుండా రవాణా చేస్తున్నారు . ఇట్టి పిడిఎఫ్ బియ్యం గురించి ట్రాలీ డ్రైవర్ కుర్ర సమ్మయ్యను,అడగగా తనది మంథని లైన్ గడ్డ అని ఆటో నడపడానికి డ్రైవర్ గా వచ్చినట్లు తెలియజేసినాడు బిట్టుపల్లి గ్రామానికి చెందిన కాసు ఓదెలు, తన కుమారుడైన కాసు రాజు, చెప్పిన విధంగా మహారాష్ట్రలోని సిరువంచకు తరలిస్తున్నట్టు తెలియజేశాడు ఇట్టి రేషన్ బియ్యం ను అక్రమంగా తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని మంథని ఎస్సై డి రమేష్, తెలిపారు.

### మనస్థాపం తో డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య ?

ఎండపల్లి, ప్రభాతవార్త,

ఉద్యోగం రాదేమోనన్న బెంగతో యువతి ఇంట్లో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన ఎండపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామం లో చోటుచేసుకుంది,స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన సమాచారం మేరకు సందెవేని గంగ జమున శ్రీనివాస్ దంపతులకు ముగ్గురు కూతుళ్ళు, మూడవ కుమార్తె శ్రీవాణి (20) చదువుల్లో రాణిస్తూ ఉండేదని, పదవ తరగతి, ఇంటర్ చదువుల్లో ముందుండేదని స్థానికులు తెలిపారు. ఈ క్రమంలో డిగ్రీ విద్య ను ధర్మారంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతోందని , ఈ క్రమంలో రోజు వారిలాగే తల్లిదండ్రులు వ్యవసాయ పనులకు వెళ్లడంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో డిగ్రీ పూర్తయ్యేలోపు ఉద్యోగం వస్తుందో రాదో నని మనస్థాపం తో తల్లిదండ్రులకు ఇంకా భారం కాకూడదనే ఉద్దేశంతో మనస్థాపం చెంది ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉమా సాగర్ తెలిపారు.

### అంజ గౌడ్ కు నివాళులర్పించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని దరూర్ క్యాంపు లో మాజీ కౌన్సిలర్ అంజ గౌడ్ ద్వాదశ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

### ఎమ్మెల్యేను కలిసిన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కలిసిన జగిత్యాల డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు,డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో నీటి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అతి త్వరలో తాగు నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

### అనాథ పిల్లల చదువుకు రూ 10 వేలు అందజేసిన సామాజిక సేవకులు సూరజ్ శివశంకర్

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త;



తండ్రి హత్యకు గురైనాడు, తల్లి జైలుకు వెళ్ళడంతో పిల్లలు ఇద్దరు అనాథలైనారు. కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం మల్లుపల్లికి చెందిన మాలే నారాయణ భార్య లక్ష్మి చేతిలో హత్యకు గురైనాడు. జగిత్యాల జిల్లా పట్టణ సామాజిక సేవకులు సూరజ్ శివశంకర్ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం 10 వేల రూపాయలు అనాథలైన పిల్లలు సాహిత్య, సాత్విక్ లవద్దకు వెళ్ళి అందించి, కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంతోషంగా బ్రతుకుతున్న కుటుంబం లోని పెద్ద దిక్కైన తండ్రి హత్యకు గురై మృతి చెందాడని పిల్లలు వారి నానమ్మ బోరున విలపించారు. సూరజ్ శివశంకర్ పిల్లలకు ధైర్యం చెప్పి శ్రద్ధగా చదువుకొని తండ్రి పేరు నిలబెట్టాలని కోరారు. ఇట్టి ఆర్థిక సహాయం అందించే కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, తదితరులు ఉన్నారు.

### విద్యానగర్ ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు

జగిత్యాల ఆర్బన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని విద్యానగర్ ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు ఆదివారం ఘనంగా జరిగాయి. అధ్యక్షులుగా మామిడి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా గుండ సురేష్, కార్యదర్శిగా గుడిసె గంగాధర్, కోశాధికారిగా కొల్లూరు శ్రీనివాస్, నిర్వహణ కార్యదర్శిగా యాంసాని హరీష్, ముఖ్య అతిథులుగా ఉటూరి నవీన్,బొడ్ల రాజు, పాశ్లేపు శంకర్,మర్యాల రాజన్న, సామాజిక కార్యకర్త రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

### ద్వి చక్ర వాహనాల దొంగల ముఠా అరెస్ట్

-5 ద్వి చక్ర వాహనాల I కారు స్వాదీనం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం తిప్పన్నపేటకు చెందిన భారతపు పెద్ది రాజం తన ఇంటి ముందు పార్కు చేసిన టు వీలర్ బైక్ ని ఎవరో గుర్తుతెలియని దొంగలు దొంగలించారని పిర్యాదిదారుడు ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ ఎస్సై సదాకర్ కేసు నమోదు చెయ్యగా దర్యాప్తులో భాగంగా జగిత్యాల రూరల్ సీఐ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రెండు స్పెషల్ టీం లు ఏర్పాటు చేయడం జరిగింది జగిత్యాల రూరల్ ఎస్సై సదాకర్ టీం ఆదివారం రోజున తెల్లవారుజామున తిప్పన్నపేట గ్రామ శివారులోని హుందాయి క్రేటా కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు అనుమానిత వ్యక్తులను విచారించగా జక్కుల గోపాల్ తండ్రి పేరు రాజన్న వయస్సు 36 సంవత్సరాలు సింగం రాజు తండ్రి పేరు నారాయణ 37 సంవత్సరాలు నేరెళ్ల నరేష్ తండ్రి పేరు వెంకటి గౌడ్ వయస్సు 35 సంవత్సరాలు సంపతి కుమారస్వామి తండ్రి పేరు పోచయ్య, 27 సంవత్సరాలు వీరంతా కలమడుగు గ్రామం జన్నారం మండలం జిల్లా మంచిర్యాల చెందినవారీగా బుర్ర రాజేందర్ తండ్రి పేరు సత్తయ్య గౌడ్, 27 సంవత్సరాలు తిర్యాని గ్రామం మండలం కొమరం భీమ్ అసిఫాబాద్ జిల్లా చెందిన వ్యక్తిగా గుర్తించారు వీరంతా ఒక ముఠాగా ఏర్పడి రాత్రి వేళలో కలమడుగు నుంచి కారులో బయలుదేరి వివిధ గ్రామాలలో ఇంటి ముందు పార్కు చేసిన బైకులను దొంగలిస్తున్నామని అట్టి దొంగిలించిన బైక్లను వారి స్వగృహంలో దాచి పెట్టామని నేరం అంగీకరించడంతో నిందుతుల నుండి ఐదు బైకులు క్రెటా కారు ఒకటి మొబైల్ ఫోన్స్ ఐదు రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు వారిని జ్యూడిషల్ రిమాండ్ కోసం మేజిస్ట్రేట్ వద్దకు పంపుతున్నామన్నారు నిందితులను చాకచక్యంగా పట్టుకొని టు వీలర్ బైక్లను రికవరీ చేసిన జగిత్యాల రూరల్ సి ఐ కృష్ణా రెడ్డి ఎస్సై సధాకర్ పార్టీ కానిస్టేబుల్ శ్రీనివాస్ గంగాధర్ రాహుల్ ఉమర్ మోహన్ లను జగిత్యాల ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐ పి ఎస్ డిఎస్పి రఘు చందన్ అభినందించారు

# శ్రీ సత్యానంద మహర్షి ఆశ్రమ స్వర్ణోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

కథలాపూర్ - ప్రభాతవార్త:



కథలాపూర్ మండలం చింతకుంట గ్రామంలోని భగవాన్ శ్రీ సత్యానంద మహర్షి ఆశ్రమ స్వర్ణోత్సవ వేడుకల్లో, భూషణ్ రావు పేట గ్రామంలో దుబ్బ మల్లికార్జున స్వామి వారి జాతర మహోత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ కు ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఆశ్రమంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న చండీ హోమంలో పాల్గొన్నారు.. అనంతరం శ్రీ జగదాంబ సమేత శ్రీ తారకేశ్వర స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు.. భారతదేశం ప్రపంచ దేశాలకు ఒక ఆధ్యాత్మిక చింతనకు దిక్సూచిగా మారుతుందని తెలిపారు.. మొన్నటి రోజున ఒమన్ లో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి కళ్యాణంలో పాల్గొన్న అని పేర్కొన్నారు.. అనంతరం స్వాములవారి చేతుల మీదుగా పత్ర పుష్పం స్వీకరించారు.. ఈ కార్యక్రమంలో శ్రీసత్య నంద మహర్షి ఆశ్రమ పీఠాధిపతులు శ్రీహరి తీర్థ స్వామి కమలానంద భారతి స్వామి విశోక తీర్థ స్వామి జగిత్యాల జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు చెదలుసత్యనారాయణ మాజీ జెడ్పిటిసి నాగం భూమయ్య మాజీ సర్పంచ్ హేమలత మల్లేశం మాజీ ఎంపిటిసి బాలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయతి నాగరాజు కట్ట శంకర్ గడ్డం భూమా రెడ్డి పులి హరి ప్రసాద్ లోక నరసారెడ్డి అన్ని పార్టీల నాయకులు అన్ని కుల సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు




# విజ్ఞాన విహారయాత్రతో విద్యార్థుల్లో అవగాహన పెరుగుతుంది

-ప్రధానోపాధ్యాయుడు అర్జున్

కథలాపూర్ - ప్రభాతవార్త:



కథలాపూర్ మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు అర్జున్ ఆధ్వర్యంలో ఆదివారం విజ్ఞాన విహార యాత్రలో భాగంగా బాసర శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ పునర్జీవ పంప్ హౌస్ సారంగాపూర్ హనుమాన్ దేవాలయం సందర్శించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అర్జున్ మాట్లాడుతూ మండలంలోని 15 ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాల నుండి సమ్మెటివ్ అసెస్మెంట్ వన్ లో టాపర్గా నిలిచిన మొదటి ఇద్దరి విద్యార్థులను ఈ విహార యాత్రకు తీసుకెళ్లామని ఈ ట్వినింగ్ ప్రోగ్రాం వల్ల విద్యార్థుల్లో పోటీ తత్వం పెరగడమే కాకుండా వివిధ పాఠశాలల విద్యార్థులను ఉపాధ్యాయులను కలవడం వల్ల భవిష్యత్తులో బాగా చదివి వివిధ రంగాల్లో ఎలా రాణించాలి అని ఆలోచన ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, పరమేశ్వర్, రవి, కృష్ణారావు,సుధాకర్. జగన్ బాలకిషన్ .రాజేష్ చంద్రమౌళి. విజయ్. సాయి రెడ్డి .శేఖర్ రమేష్ .నాగరాణి .అరుణ. పద్మలత .సిఆర్పిలు గణేష్ రాజేందర్లు పాల్గొన్నారు

# ముగిసిన జువ్వాడి రత్నాకర్ రావు స్మారక ప్రైమరీ లీగ్ క్రికెట్ టోర్నీ

## విజేతులకు బహుమతులు అందజేత

కోరుట్ల, ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణ కాలేజీ గ్రౌండ్లో జరుగుతున్న జువ్వాడి రత్నాకర్ రావు స్మారక కోరుట్ల ప్రైమరీ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఆదివారం జరిగింది. ఈ ఈ టోర్నీలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు, ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. కేపీఎల్ ఫైనల్ మ్యాచ్లో అల్ మదిన, రాయల్ కింగ్ జట్లు తలపడగా హోరాహోరీగా జరిగిన మ్యాచ్లో అల్ మదీనా జట్టు ప్రథమ స్థానం సాధించగా, రాయల్ కింగ్ జట్టు ద్వితీయ స్థానం సాధించింది. మ్యా ఆఫ్ ది మ్యాచ్ రవికిరణ్, బెస్ట్ కీపర్ కళ్యాణ్, మోస్ట్ వ్యాలెబుల్ ప్లేయర్ మహేష్ లకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు లు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఓటమిని స్ఫూర్తిగా తీసుకున్నప్పుడే ముందుముందు గెలుపు సాధ్యమవుతుందన్నారు. క్రీడల వల్ల మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# యాదవుల చైతన్యమే ధ్యేయం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లాలో యాదవులను చైతన్య పరచడమే ధ్యేయంగా ముందుకు సాగుదామని యాదవ సంఘం అడహక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు. కోరుట్ల మండలంలోని కిషన్ రావ్ పేట గ్రామంలో యాదవ సంఘ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవుల ఐక్యత, సభ్యత్వాలు సంఘ బలోపేతం యాదవ హక్కుల సాధన సమస్యల పరిష్కారం తదితర విషయాలు చర్చించామన్నారు. అనంతరం కిషన్ రావ్ పేట గ్రామ యాదవ సంఘ సభ్యులు మొత్తం 16 మంది సభ్యత్వం తీసుకోగ సభ్యత్వ రశీదులను ఇంచార్జిలు కల్లూరి దేవయ్య యాదవ్, అరికంటి సాగర్ యాదవ్ అడహక్ కమిటీ జిల్లా అధ్యక్షుడు మల్లేష్ యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అడహక్ కమిటీ ఇంచార్జి లు కల్లూరి దేవయ్య యాదవ్ అరికంటి సాగర్ యాదవ్, సంఘ పెద్దమనుషులు ముక్కెర రాజ గంగారాం యాదవ్, బీస మల్లేష్ యాదవ్,పోతర్ల మహేష్ యాదవ్,ముక్కెర మల్లేష్ యాదవ్, మధు యాదవ్,గుంట నరేష్ యాదవ్,బీస రాజ మల్లయ్య యాదవ్,రాజకుమార్ యాదవ్,వంగ మహేష్ యాదవ్,రమేష్ యాదవ్,గంగ రాజం యాదవ్, గడేల వెంకటేష్ యాదవ్, ప్రకాష్ యాదవ్,నర్సయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎంఎ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ తిమ్మాపూర్ రఘురాములకోట గ్రామంలో ఐఎంఎ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవల కార్యక్రమాన్ని నిర్వహించారు వైద్యులు గ్రామస్థులకు రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఎ ప్రధాన కార్యదర్శి డా.శ్రీనివాస్ రెడ్డి డా వాసాల శ్రీధర్ ఇతర వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు

# ఢిల్లీ ఎన్నికల్లో విజయ దుందుభి మ్రోగించిన బిజెపి

- కమల వికాసానికి జాతీయ స్థాయి నాయకుల ఎనలేని కృషి

కోరుట్ల, ప్రభాతవార్త:



విశ్వ గురువు నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సమగ్రవంతమైన పరిపాలన విధానానికి ఆకర్షితులైన ఢిల్లీ ప్రజలు మంచి తీర్పును అందించారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జాతీయ నాయకుల నుండి సామాన్య కార్యకర్తలు అందరూ కలిసి సాధించిన గొప్ప విజయమని, రెండు దశాబ్దాల నుండి ఢిల్లీ ప్రజలను మభ్యపెడుతూ అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ మరియు ఆప్ పార్టీలకు ఈ విజయంతో సరైన సమాధానం ఢిల్లీ ప్రజలు చెప్పారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సబ్సిడీ పథకాలను తామే అందిస్తున్న సబ్సిడీలు అని, బిజెపి పాలనేతర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మభ్యపెడుతూ కులాలు మతాల పేరుతో విభజించి పాలిస్తున్నాయన్నారు. ఈ ఎన్నికల్లో ఆప్ పార్టీ మరియు కాంగ్రెస్ పార్టీ లను భూస్థాపితం చేయడానికి తెలంగాణ రాష్ట్రం నుండి బిజెపి పార్టీ నాయకులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ధర్మపురి అరవింద్, ఇతర ముఖ్య నాయకుల సమిష్టి కృషి వల్ల బిజెపి విజయం సాధించిందన్నారు.

# శ్రీ పోతూలూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు శ్రీనివాస్

భీమారం, ప్రభాతవార్త:



మండలంలోని గోవిందారం గ్రామంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి పోలేరమ్మలన ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# టియూడబ్ల్యూజే హెచ్ 143 రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గంగుల రాంగోపాల్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టు సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సీనియర్ రిపోర్టర్ గంగుల రాంగోపాల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాజన్న సిరిసిల్లా జిల్లా వేములవాడలో ఆదివారం టియూడబ్ల్యూజే హెచ్ 143 మహాసభ ను నిర్వహించగా, మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ హాజరయ్యారు. యూనియన్ నూతన కమిటీ లను ఎన్నుకోగా ఈ ఎన్నికలో భాగంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గంగుల రాంగోపాల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# టియూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా అధ్యక్షులుగా శికారి రామకృష్ణ, అంజుగౌడ్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:





తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టు సంఘ జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా శికారి రామ కృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా (టెంజ్) అధ్యక్షుడిగా దొమ్మాటి అంజు గౌడ్ను ఏకగ్రీ వంగా ఎన్ను కున్నారు. రాజన్న సిరిసిల్లా జిల్లా వేములావాడలో ఆది వారం టియూడ బ్యూజే హెచ్ 143 మహాసభ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ హాజరయి యూనియన్ నూతన కమిటీ లను ఎన్నుకున్నారు. యూనియన్ బలోపేతానికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు వీరితోపాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్,టెంజ్ రాష్ట్ర అధ్యక్షుడు రమణ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

సారంగాపూర్ ప్రభాత వార్త :





సారంగాపూర్ మండలలం లో ని బట్టపల్లి గ్రామంలో ఆదివారం రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహ ఏర్పాటుకు జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్ భూమి పూజ చేసారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు చేయటం ద్వారా భావి తరాలకు ఆదర్శంగా నిలుస్తారన్నారు అంబేద్కర్ మార్గంలో నడిచి విద్య,సంస్కారం పెంపొందించి,చెడు అలవాట్లకు దూరం గా ఉండాలన్నారు భారతదేశంలో అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడం లో అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే.అని అన్నారు విభిన్న జాతులు,సంస్కృతులు,భాషలు ఉన్న భారత దేశంలో భారత రాజ్యాంగం పాటించడం ద్వారా నే ఐకమత్యం గా ఉన్నాం.అని అన్నారు నేటి ప్రపంచం లో భారతదేశం ఇతర దేశాలకు దిక్సూచిగా మారిందన్నారు ..యువత అంబేద్కర్ గారిని ఆదర్శంగా తీసుకోవాలి.గొప్పగా ఎదగాలి.నేటి సమాజంలో అంటరాని తనం అనేది నేరం.అని అన్నారు భారత దేశంలో మొట్ట మొదటిసారి కుల గణన చేసి ఆమోదించిన రాష్ట్రం తెలంగాణ ,నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు .బడుగు బలహీన వర్గాలకు జనాభా ప్రాతిపదికన గొప్ప అవకాశాలు కల్పించడం కోసం కుల గణన చేపట్టడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు శోభన్,ప్రధాన కార్యదర్శి ప్రేమానందం, మండల,గ్రామ నాయకులు గుర్రాల రాజేందర్ రెడ్డి,మనోహర్ రెడ్డి,సొల్లు సురేందర్,డిల్లీ రామారావు,సుధాకర్ రావు,శేఖర్ గౌడ్,నరసింహ రెడ్డి,నారాయణరావు,స్వామి,సాయిలు,జలపతి,ధర్మయ్యా,ప్రసాద్ శాంసన్,శేఖర్, మల్లయ్య,దళిత సంఘం నాయకులు నారాయణ, అడ్వకేట్ లక్ష్మీ నారాయణ,శ్యామ్,దళిత సంఘం నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పిఆర్‌టియు టిఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

పంచాయతీరాజ్ ఉపాధ్యాయల సంక్షేమం కొరకు సామల యాదగిరి గారు స్థాపించిన పి ఆర్ టి యు 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు పి ఆర్ టి యు టీ ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనందరావు జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు యాల్ల అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ పి ఆర్ టి యు టి ఎస్ ఆవిర్భావం నుండి ఉపాధ్యాయుల సంక్షేమం కొరకు జీరో వన్ జీరో జీతాలు బదిలీలు పదోన్నతుల లో కౌన్సిలింగ్ విధానం హై స్కూల్ లలో ఫిజికల్ సైన్స్ ఇంగ్లీష్ పోస్టుల మంజూరి మహిళ ఉపాధ్యాయులకు మెటర్నటీ చైల్డ్ కేర్ లీవులు మంజూరు చేయించిన ఘనత పి ఆర్ టి యు దే అని వారన్నారు ప్రభుత్వం గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓ పి ఎస్ ను అమలు చేయాలని వారు అన్నారు ఈ సందర్భంగా చాలా సంవత్సరాలు పి ఆర్ టి యు కు సేవ చేసిన విశ్రాంత ఉపాధ్యాయులు కోగిల సత్యనారాయణ పైడిపల్లి సత్యనారాయణ రావు దండే గంగాధర్ మోర గోవర్ధన్ ల ను సన్మానించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏవిఎన్ రాజు సురేఖ జమున కోగిల



కృష్ణ సత్యరాజ్ రవికుమార్ మహేష్ సంధి శ్రీనివాసరెడ్డి కుంభాల శ్రీనివాస్ రెడ్డి రాజేందర్ రెడ్డి రాజేష్ రత్నాకర్ రావు దుబ్బయ్య రాజగోపాల్ వాజిద్ వసంత అనూజ చందన ప్రశాంతి శ్రీదేవి విద్యా దేవి పద్మ తరంగిణి తదితరులు పాల్గొన్నారు

# తాటి పెల్లిలో ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:





జగిత్యాల మండలం రూరల్ తాటిపెల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 41వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీవారి కళ్యాణాన్ని ఆలయ అర్చకులు ఏటూరి ఆంజనేయ చార్యుల పరియవేక్షణలో పండితులు రఘు కొండపల్కాల కోదండ రాము గరిమిల్ల విష్ణు వారి ఆధ్వర్యంలో అంగ రంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి శ్రీదేవి భూదేవి ల కళ్యాణాన్ని భక్తులు గ్రామస్తుల భూ దాత బోనగిరి శివ నాగయ్య వంశీకుల ఆధ్వర్యంలో కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు తదుపరి విచ్చేసినటువంటి భక్తులకు తీర్థప్రసాదాల అన్న ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాడెం రత్నమాల శంకర్ మాజీ ఎంపిటిసి పూదరి శ్రీనివాస్ బొలిశెట్టి గంగారెడ్డి నీరేటి గంగారెడ్డి తిప్పని శ్రీనివాస్ ఎంబారి నారాయణ కొల గంగారెడ్డి బకిశెట్టి ఆంజనేయులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు ఈ కల్యాణ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు విచ్చేసిన భక్తులకు ఆలయ ఉత్సవ కమిటి వారు కృతజ్ఞతలు తెలిపారు

# మున్సిపల్ పార్కు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా పాత సుధాకర్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



మున్సిపల్ పార్కు వాకర్స్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం పట్టణం లోని మున్సిపల్ పార్క్ లో నిర్వహించారు. అధ్యక్షులు గా పాత సుధాకర్, ఉపాధ్యక్షులుగా పాలితెపు శంకర్, కార్యదర్శి గా రంగుశేఖర్, కోశాధికారిగా జిడిగే శ్రీనివాస్,సహకార దర్శిగా వి. నాగభూషణం గౌరవ సలహాదారుగా కొత్తప్రతాప్, గౌరవ అధ్యక్షులుగా గాజుల రాజేందర్, సభ్యులు పాల్గొన్నారు.

# నరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

ప్రభాత వార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో అతిపెద్ద పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహ వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రోజున లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణోత్సవంలో భాగంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి బ్రహ్మోత్సవాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహిం చారు. బీర్పూర్ సారంగాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు యూత్ అధ్యక్షులు , మాజీ సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు వివిధ హోదాలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల వార్త



# ఎమ్మెల్యే ని కలిసి ధన్యవాదాలు తెలిపిన పోరండ్ల గ్రామ దళిత సంఘ నాయకులు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త :



జగిత్యాల మండలం రూరల్ పోరండ్ల గ్రామ దళిత సంఘ నాయకులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్వార్టర్ లో కలిసి పోరండ్ల గ్రామానికి ఎస్సీ సబ్ ప్లాన్ లో నిధులను మంజూరు చేసినందుకు గాను ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపారు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు నిదులు మంజూరుకు వినతి పత్రాన్ని అందజేశారు

# నిజాయితీ చాటుకున్న సామాన్యుడు

## -జాతరలో దొరికిన మొబైల్ పోలీసులకు అప్పగింత

ప్రభాతవార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో అతిపెద్ద పుణ్యక్షేత్రంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి క్షేత్రంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా జరుగుతున్న జాతరలో గుర్తు తెలియని వ్యక్తి ఎవరో మొబైల్ పోగొట్టుకోగా జాతరలో చిన్న గుడారం వేసుకొని దుకాణం నడుస్తున్న రాము నాయక్ అనే వ్యక్తికి దొరకగా అది ఎవరికి సంబంధించినదని ఎంక్వయిరీ చేయగా ఎవరిదో తెలియకపోవడంతో అందుబాటులో ఉన్న పోలీస్ స్టేషన్ లో అప్పగించి నిజాయితీ చాటుకున్నారు. చాలా విలువైన మొబైల్ దొరికినప్పటికీ దానిని పోగొట్టుకున్న వ్యక్తికి చెందాలని పోగొట్టుకున్న వ్యక్తి చాలా బాధలో ఉంటాడని భావించి తన నిజాయితీ చాటుకున్నందుకు గ్రామస్తులు జాతరకు వచ్చినటువంటి భక్తులు రాములయ్యకున్న అభినందించారు. నిజాయితీ చాటుకున్న రాములు నాయకును పోలీసులు అభినందించి మొబైల్ పోగొట్టుకున్న వ్యక్తి ఎవరు కనుక్కొని త్వరలో మొబైల్ అందజేస్తామని హెడ్ కానిస్టేబుల్ చందులాల్, కానిస్టేబుల్ సంధ్యారాణి తెలియజేసినట్టు తెలిపారు.

# కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యేకి ఆహ్వాన పత్రిక

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం అంబారిపేట్ గ్రామం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ వేంకటేశ్వర స్వామి 25 వ కళ్యాణ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కి వారి నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేసిన అంబారి పేట్ వెంకటేశ్వర ఆలయ కమిటీ సభ్యులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం

కోరుట్ల, ప్రభాతవార్త:



పట్టణంలోని జిఎస్ గార్డెన్లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం పని చేస్తున్న ప్రభుత్వమని, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించుకుంటే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే కోరుట్ల నియోజకవర్గానికి అధికమైన నిధులు మంజూరు చేయించుకొని నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చన్నారూ. ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావుతో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

మేడిపల్లి, ప్రభాతవార్త:



మేడి పెల్లి మండలంలోని ఆదర్శంగా తీసుకొని పోరుమల్ల గ్రామంలో శ్రీ దేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి.. వారి 40వ వార్షిక బ్రహ్మోత్సవములు (జాతర ) సందర్బంగా స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి, వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు " ఏనుగు మనోహర్ రెడ్డి జగిత్యాల జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఒద్దినేని హరిచరణ్ రావు లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. వారి వెంట పోరుమల్ల గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కొండా పూర్ గ్రామం మాజీ సర్పంచ్ ద్యావన పెల్లి అభిలాష్, గుండ్ల పెల్లి మాజీ సర్పంచ్ సంపత్ కుమార్,బీఆర్ఎస్ పార్టీ కథలా పూర్ మండల శాఖ మాజీ అధ్యక్షులు కల్లెడ శంకర్,బద్ధం మహేందర్ తదితరులున్నారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి జాతర కళ్యాణం

మేడిపల్లి, ప్రభాతవార్త:





మేడిపల్లి మండలంలోని పోరుమల్ల గ్రామంలో వెంకటేశ్వర్ల స్వామి జాతర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఈ వేడుకలకు వేములవాడ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రాగా ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పూర్ణకుంభం తో ఘన స్వాగతం పలికారు. శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర కళ్యాణం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో టిపిసిసి గల్ఫ్ కన్వీనర్ భీమారం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మేడిపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్, తాజా మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా ఉపాధ్యాయుల, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కార్యశాల

కోరుట్ల, ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో జగిత్యాల జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల కార్యాశాల జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు అధ్యక్షతన జరిగింది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాల వారీగా కార్యాశాల నిర్వహించి ఈ ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యన్నగారి భూమన్న, సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి సతీమణి, గోదావరి అంజిరెడ్డి, జగిత్యాల జిల్లా ప్రభారీలు రంజిత్ మోహన్ జి, అందాపూర్ రాజేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, కోరుట్ల అసెంబ్లీ ప్రబారి భోగ శ్రావణి, జగిత్యాల జిల్లా కన్వీనర్ వడ్డేపల్లి శ్రీనివాసన్, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్, ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, కోరుట్ల అసెంబ్లీ ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ సుధవేణి మహేష్ ,పట్టణ ప్రధాన కార్యదర్శి ఇట్యాల నవీన్ , జగిత్యాల జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, రాష్ట్ర ఐటీ సెల్ నాయకులు మిట్టపల్లి సాయి , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నలువాల తిరుపతి, రాష్ట్ర బీజేవైఎం కార్యవర్గ సభ్యులు ధోనికెల నవీన్ , సాడిగే మహేష్, వివిధ మండలాల బిజెపి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, వివిధ మోర్చాల జిల్లా అధ్యక్ష కార్యవర్గ సభ్యులు, బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎల్ రమణ ను కలిసిన పద్మశాలి సంఘం నాయకులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

మల్యాల మండల పద్మశాలి సంఘ సభ్యులు ఎమ్మెల్సీ ఎల్ రమణ ను వారి నివాసంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్బంగా మల్యాల పద్మశాలి సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బోడ గోవర్ధన్ ప్రధాన కార్యదర్శి తాటిపాముల రాజేందర్, బండారి అశోక్, ఆడువాల కృష్ణ, గాలిపెల్లి అంజయ్య సంఘ సభ్యులు మరియు పార్టీ పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, మాజీ ప్యాక్స్ చైర్మన్ సత్యం రావు తదితరులు పాల్గొన్నారు.






## అనాధ శవానికి మున్సిపల్ సిబ్బంది దహన సంస్కారాలు

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ ఆదేశాలతో ముత్యంపేట గ్రామ శివారులో గల డి 29 కెనాల్ కల్వర్టులో అనాధ మహిళా శవము గత రెండు రోజుల కింద చనిపోయినందున మెట్పల్లి ప్రభుత్వ హాస్పిటల్ మార్చురీలో శవం భద్రపరచడం జరిగింది గత రెండు రోజుల నుండి ఎవరూ రానందున మల్లాపూర్ పోలీస్ వారి విన్నపం మేరకు మున్సిపల్ సిబ్బందితో అనాధ మహిళా శవమును ఆదివారం దహన సంస్కారాలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముజీబ్, కానిస్టేబుల్ కిరణ్, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు

## చైతన్య నగర్ 2 వడకట్టు సంఘం ప్రమాణ స్వీకారమహోత్సవం


మెట్ పల్లి టౌన్ ప్రభాత వార్త:



పట్టణంలోని స్థానిక వాసవి దేవాలయంలో ఆదివారం చైతన్య నగర్ 2వ వాడకట్టు సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన బండారి గోపికృష్ణ ను జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మైలారపు లింబాద్రి ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం కార్యదర్శిగా కంటాల సత్యనారాయణ కోశాధికారిగా కొండ్లె రాజేష్ ఉపాధ్యక్షులుగా కొత్త సంతోష్ సహాయ కార్యదర్శిగా ఎల్మి నాగభూషణం లను పట్టణ అధ్యక్షులు మైలారపు రాంబాబు ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది అనంతరం గోఫిక్రిష్ణ మాట్లాడుతూ సంఘము అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు జిల్లా అధ్యక్షులు. లి0బద్రి మాట్లాడుతూ వడకట్టు సంఘాలతో అభివృద్ధి జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఏల్మి రవి కోశాధికారి దొంతుల లక్ష్మీనారాయణ చడ చందు కటకం శంకర్ చాడ సురేష్ కోట కిరణ్ కుమార్ ద్నొతుల సంతోష్ చకినం కేదార్ నాథ్ చిట్టిమిల్లి శ్రీనివాస్ పుల్లూరి నవీన్ బండారి శివ బాసెట్టి హరీష్ పా0పట్టి అరుణ్ పాల్గొన్నారు.

## నామకరణ మహోత్సవ లో పాల్గొన్న ఎమ్మెల్సీ ఎల్ రమణ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్లో ఆదివారం జగిత్యాల పద్మశాలి సంఘం అధ్యక్షులు భోగ గంగాధర్ మనుమరాలు నామకరణ మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎల్ రమణ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

# బీసీలను మభ్యపెట్టి వంచి ఉంచితే సహించేది లేదు

**-బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లను చట్టబద్ధత చేయాలి**

**-బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు**

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త :

బీసీలను మభ్యపెట్టి వంచి ఉంచితే సహించేది లేదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బీసీ భవన్ లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా శాఖ అధ్యక్షుడు వీరబోయిన మల్లేష్ యాదవ్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు హాజరై మాట్లాడుతూ బీసీ కులగణన బీసీలకు అమృతంలా ఉపయోగపడుతుందని తెలంగాణలోని బీసీలందరూ ఊహించారని కానీ అసెంబ్లీలో పెట్టిన లెక్కలను ముఖ్యమంత్రి మాట్లాడిన మాటలను బట్టి అది బూడిదలో పోసిన పన్నీరులా అయిందని అన్నారు. 2014లో బీసీల జనాభా 51 శాతం ఉంటే 2024 సంవత్సరంలో 46 శాతం ఎలా తగ్గుదన్నారు . దాదాపు 21 లక్షల బీసీ జనాభా తగ్గడమేమిటి అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అసెంబ్లీలో బీసీల కులాలపై సర్వే లెక్కలపై ప్రభుత్వం ముఖ్యమంత్రి తీరును చూస్తే బీసీ లందరూ ముక్కు మీద వేలు వేసుకుంటున్నారని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ లో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి ఇప్పుడు పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు ఇస్తామని అనడం ఎంతవరకు సమంజసం అన్నారు . బీసీ కులగలను ప్రారంభించినప్పుడు రాష్ట్రంలో ఒక పండుగ వాతావరణం ఉన్నదని బీసీ కులాలు ,సంఘాలు ,నాయకులు సంబరాలు



చేసుకున్నారని అన్నారు. బీసీలకు న్యాయం ప్రభుత్వం పునర్ పరిశీలించి బీసీ లెక్కను సరి చేయాలన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వీరబోయిన మల్లేష్ యాదవ్ ,సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తడక కమలాకర్ ,జిల్లా నాయకులు తోట రాములు, బచ్చు ప్రసాద్, ఇల్లంతకుంట తిరుపతి ,దుబాల కొండయ్య, సామల తిరుపతి ,కత్రోజే శంకర్, కస్ప రవీందర్ ,చిందం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి సాధికార సంఘం జిల్లా అధికార ప్రతినిధిగా శ్రీనివాస్ యాదవ్

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:



బిసి సాధికార సంఘం జిల్లా అధికార ప్రతినిధి గా మ్యాకల శ్రీనివాస్ యాదవ్ ఆదివారం ఏక గీవంగా ఎన్నికయ్యారు . మండలములోని వల్లంపట గ్రామానికి చెందిన శ్రీనివాస్ యాదవ్ ను రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య నియామక పత్రాన్ని అంద జేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసిల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు . సమాజములో సగ భాగం బిసి కులాలు ఉన్న అగ్ర కులాల చేతిలో పావులుగా మారుతున్నారని సూచించారు .రాబోయే రోజుల్లో బిసి లు ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు .

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:



ఇల్లంతకుంట మండలంలోని నర్సక్క పేట గ్రామంలో ఇటీవల మరణించిన తిప్పరవేణి శ్రీనివాస్ కుటుంబాన్ని మానకొండూరు శాసన సభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ ఆదివారం పరామర్శించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబాలకు సంతాపం తెలియజేసి, కుటుంబాలకు అండగా ఉంటానని తెలిపారు . ఈ కష్ట కాలాన్ని అధిగమించగలగాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణంలో అలంకారణ కోసం భారీ విరాళం అందజేసిన శ్రీ కృష్ణ ఫౌండేషన్

ప్రభాతవార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల లోనే అతి పెద్ద పుణ్యక్షేత్రం లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణం అత్యంత వైభవంగా అంగరంగ వైభవంగా నిర్వహించడానికి తుంగూరు గ్రామానికి చెందిన శ్రీకృష్ణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఒగుల అజయ్ ఒక లక్ష 35 వేల రూపాయలు స్వామివారి అలంకరణ కోసం అందజేసినట్టు తెలియజేశారు. గతంలో కూడా ఏకాదశి సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి అలంకారణ కోసం ఒక లక్ష35000 అందజేశానని తనకు దేవుడు ప్రసాదించిన ధనం నుండి కొంత ధనం పేదవారి సేవకు ఉపయోగించడంతో పాటు మనకు ఈ జన్మని ప్రసాదించి మన ధర్మం సృష్టికి మూలమైన భగవంతుని సేవలో కూడా కొంత భాగాన్ని కేటాయించడం సంతోషంగా ఉందని తెలిపారు.గత సంవత్సరం నుండి నరసింహా స్వామి అలంకరణకు విరాళం అందజేస్తున్నట్టు తెలియజేశారు. స్వామివారి అలంకరణ కోసం ప్రతిసారి ముందుకు వచ్చి విరాళం అందజేస్తున్న శ్రీకృష్ణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఒగుల అజయ్ అనిల దంపతులను ఆలయ ఈవో శ్రీనివాస్, బీర్పూర్ మండల ప్రజలు అభినందించారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ ఎల్ రమణ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :



జగిత్యాల పట్టణానికి చెందిన బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు సీపెల్లి రవీందర్ గౌడ్ తల్లి సీపెల్లి గంగమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆదివారం వారి కుటుంబ సభ్యులను మరియు జగిత్యాల పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు పొట్టవత్తిని చక్రపాణి తండ్రి ధర్మయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి స్వగ్రామం మెడిపెల్లి మండలం పొరుమల్ల గ్రామంలోని నివాసంలో కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ ఎల్ రమణ పరామర్శించారు. వారి వెంట వొళ్ళెం మల్లేశం,వీరబత్తిని అనిల్ కుమార్,గుడాల రాజేష్, ముస్కరి బాలాజీ, అకుబత్తిని మనోజ్ కుమార్,కొండ్ర గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## బిజెపి శ్రేణుల సంబరాలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



ఢిల్లీ రాష్ట్రం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా సిరిసిల్ల పట్టణ శాఖ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం గాంధీ చౌక్ లో పటాకులు పేల్చి సీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. బిజెపి ప్రభుత్వం రావాలని అన్ని రాష్ట్రాలు కోరుకుంటున్నాయి ఢిల్లీ ఎన్నికల విజయమే నిదర్శనం అన్నారు . ఈ కార్యక్రమం మున్సిపల్ మాజీ చైర్మన్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఆడేపు రవీందర్ జిల్లా అధికార ప్రతినిధి నవీన్ యాదవ్ పట్టణ ఉపాధ్యక్షులు చొప్పదండి అంజన్న ఊరగొండ రాజు మోర శ్రీహరి కార్యదర్శి పంపరి అర్జున్ కోశాధికారి చొప్పదండి శ్రీనివాస్ యువ మోర్చా అధ్యక్షుడు వంగ అనిల్ గాజుల వేణు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా భక్తాంజనేయ రుక్మిణి విఠలేశ్వర కాలభైరవ ఆలయ వార్షికోత్సవం

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త:



సిరిసిల్ల పట్టణంలోని గాంధీ నగర్ శ్రీ భక్తాంజనేయ రుక్మిణి విఠలేశ్వర కాలభైరవ స్వామి వారి ఆలయంలో ఆదివారం ఆలయ 34 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం ధ్వజారోహణము అష్టోత్తర శతనామావళి పూజా కార్యక్రమం, శ్రీ రుక్మిణి వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణము అనంతరం మహా యజ్ఞాన్ని ఆలయ అర్చకులు లగిశెట్టి రమేష్ పంతులు , గోషికొండ సత్తయ్య పంతులు నిర్వహించారు . అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించినారు . ఇట్టి కార్యక్రమంలో స్థానిక వార్డు మాజీ కౌన్సిలర్ గుండ్లపెల్లి నీరజ పూర్ణచందర్ , ఆలయ అధ్యక్షులు వడ్లకొండ ఆనందం, కార్యదర్శి కుడిక్యాల శంకర్ , సహాయ కార్యదర్శి పతిపాక వేణుగోపాల్, కోశాధికారి కోమాకుల ఆంజనేయులు , ఆలయ కమిటీ సభ్యులు యేముల నారాయణ, స్వర్గం ప్రసాద్,పరికిపండ్ల నారాయణ, పంతం రవి, గాజుల రవి, భక్తులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలో ఆదివారం రోజున స్టార్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ హాస్పిటల్, శివాని హాస్పిటల్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ వైద్య శిబిరం మడ్డి నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఫౌజ్య డిసిహెచ్,డాక్టర్ ఉమామా డీజీఓ,డాక్టర్ టి.అనూషరాణి ఎంబిబిఎస్ ఎండి ఫిజిషన్,డాక్టర్ గోపి సుందర్ అడ్మినిస్ట్రేటర్ పాల్గొన్నారు.వారి వెంట ఉయ్యాల పర్శరామ్ గౌడ్,మడ్డి నాగరాజు గౌడ్,సంగెం వేణుగోపాల్, అపరదా అజయ్ పటేల్,ఉయ్యాల మహేష్ గౌడ్ ఉన్నారు.


# రేషన్.. జనం.. పరేషన్..

## మీసేవాలకు బారులు తీరుతున్న ప్రజలు..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**



రాష్ట్రంలో స్థానిక సంస్థలకు ఎన్నికల సమయం సమీపిస్తున్న తరుణంలో, సంవత్సరాల తరబడి రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన నిరుపేద కుటుంబాలు కొత్త సర్కారు కొలువు దీరడంతో, 14మాసాలుగా కొత్త రేషన్ కార్డుల కోసం ఇప్పటికి పలుమార్లు దరఖాస్తు పెట్టుకున్న, ప్రజలు ఇటీవల కుటుంబ సర్వేలో తిరిగి రేషన్ కార్డుల కోసం దరఖాస్తు పెట్టుకున్నారు. ఇంత వరకు రేషన్ కార్డులు రాక, జనం పరేషన్ అవుతున్నారు. గత రెండు, మూడు రోజులుగా పత్రికలలో, సామాజిక మాద్యమాలలో రాష్ట్రంలో కొత్త రేషన్‌కార్డుల జారీకి రాష్ట ఎన్నికల కమీషన్ బ్రేక్ వేసినట్లు జరుగుతున్న ప్రచారంపై ఎన్నికల కమీషన్ ఇప్పటికే వివరణ ఇచ్చింది. రేషన్‌కార్డు జారిని నిలిపివేయాలని తాము ఇంత వరకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని కమీషన్ స్పష్టం చేసింది. ప్రజాపాలన సర్వేలో రేషన్ కార్డుల కోసం అర్హులైన పేదలు కొత్త రేషన్ కార్డులు ఇస్తామని మొదట రాష్ట్ర ప్రభుత్వం చేప్పడం జరిగింది. ఇంత వరకు రేషన్ కార్డుల పంపిణీ జరగకపోవడంతో మరోసారి మీసేవాలో దరఖాస్తు చేసుకోవాలంటూ కరీంనగర్ పాత జిల్లా పరిధిలో ప్రచారం నాలుగు రోజులుగా సామాజిక మాద్యమాలలో జరుగుతుండడంతో, గ్రామీణ పేద ప్రజలు కొత్త రేషన్ కార్డుల కోసం మరోమారు మీ సేవా కేంద్రాలకు పరుగులు తీస్తున్నారు. ఈ రేషన్ కార్డుల మంజూరిపై ప్రజల్లో గందరగోళ పరిస్థితులు ఇప్పటికే నెలకొని ఉన్నాయి. మరో పక్క ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రజలు మీసేవాలో మరోమారు అప్లై చేసుకోవడానికి వీలులేదని సర్కారు చెబుతుంది. కొత్త కార్డుల జారీకి స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఎలాంటి నిలుపుదల హామీలు ఎన్నికల కమీషన్ ఉత్తర్వులు జారీ చేయలేదని కమీషన్ పేర్కొంటుండడంతో గ్రామాలలలో, పట్టణలలో అర్హులైన పేదలు, ఇక రేషన్ కార్డులు వచ్చినట్టేనని ఒక పక్క నిట్టురుస్తుండగా, మరో పక్క స్థానిక ఎన్నికల అనంతరం దరఖాస్తు చేసుకున్న వారందరికి రేషన్ కార్డులు వస్తాయని, అధికార పార్టీకి చెందిన నేతలు గ్రామాలలో ప్రజలకు హామీ ఇస్తున్నారు. దీనితో రేషన్‌కార్డుల జారీపై గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. దారిద్ర రేఖకు దిగువున ఉన్న నిరుపేద, విడిపోయి జీవనం గడుపుతుండడంతో, అధిక సంఖ్యలో రేషన్ కార్డులు ఆశించేవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుపోతుంది. రేపో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో వార్డు సభ్యులు మొదలుకుని, సర్పంచులు, ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు ఓటర్ దేవుళ్లకు రేషన్ కార్డులతో పాటు పెన్షన్లు, డబుల్ బెడ్ రూం ఇండ్లు, స్థలం ఉన్న వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, రైతులకు ఆత్మీయ భరోసా, రుణమాఫీ, మహిళలకు పెన్షన్లు, సంక్షేమ పథకాలను గ్రామాలలో పోటీ చేయబోతున్న అభ్యర్థులకు ఓటర్లకు పథకాలను ఏరగా చూపేడుతూ ఓట్లు దండుకునేందుకు ఈ పథకాలు వజ్రాయుదాలుగా పనిచేయనున్నాయి. ఇప్పటికే గ్రామాలలో ఎన్నికల సందడి మొదలుకావడంతో, ప్రజల



పేద మద్య తరగతి కుటంబాలకు రేషన్ కార్డులు కల్గిఉంటే కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు వీరు అర్హులము అవుతామని ప్రజలు భావిస్తుండడంతో, అన్ని పథకాలకు ఆధారం రేషన్ కార్డు కావడంతో, కొత్త రేషన్ కార్డు కోసం అర్హులైన పేద ప్రజలు స్థానిక అధికార పార్టీ నేతల చుట్టూ, అధికారుల చుట్టూ కాళ్ల అరిగేలా తిరుగుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన సర్వేలో దరఖాస్తులు చేసుకున్న అర్హులందరికి తక్షణమే రేషన్‌కార్డులు మంజూరు చేయాలని, పల్లెల్లోని జనం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. గత 4-5 సంవత్సరాలుగా రేషన్ కార్డుల జారీ లేకపోవడంతో, కొత్తగా పెళ్లి చేసుకున్న జంటలు ఉమ్మడి కుటుంబంతో అవసరాలను గుర్తించిన నేతలు రేషన్ కార్డులు, సంక్షేమ పథకాలు ఇప్పించే పుచికత్తు తమదేనంటూ ప్రజలను మభ్యపెడుతున్నారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులతో పాటు ఇతరత్ర సంక్షేమ పథకాలతో పాటు ఎప్పటి నుండి అమలు చేసేది, జిల్లా అధికార య ంత్రాంగం ద్వారా నిర్దిష్టమైన సమయాన్ని ప్రజలకు వెల్లడించాలని, లేని పక్షంలో రేషన్ కార్డులు, సంక్షేమ పథకాలు స్థానిక ఎన్నికలలో ఓటు బ్యాంకుగా మలుచుకోవడానికి అన్ని రాజకీయ పార్టీల నేతలు గ్రామాలలో ఓటర్లను మభ్యపెడుతూ ముందుకు సాగుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుల జారీపై నిర్థిష్టమైన ప్రకటన చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

బోయినిపల్లి మండలం తడగొండ గ్రామానికి చెందిన రెండ్ల బాపన్న, అనంతపల్లి గ్రామానికి గ్రామ బిఆర్ఎస్ గ్రామ ఎస్సి సెల్ అధ్యక్షులు రోమాలు తిరుపతి తల్లి రోమాల కనుకమ్మ, ఇదే గ్రామానికి చెందిన బోస్ పోచవ్వ లు ఇటీవల అకాల మరణం చెందగా ఆదివారం మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తడగొండ తాజా, మాజీ సర్పంచ్ చిందం రమేష్, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ ఆజ్జు, మాజీ ఉప సర్పంచ్ పర్శ మల్లేశం, సోషల్ మీడియా కన్వీనర్ కమల్ గౌడ్, అలువాల రాజయ్య, మల్లారపు చందు, పొన్నం తిరుపతి, బుర్ర రాజు, రాకేష్, జంగా ఓదెలు, వినయ్, చంటి, గంగాధర అంజయ్య, లచ్చయ్య, మురళి, కన్నం హన్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణలో రాబోయేది బిజెపి సర్కార్

**మానకొండూర్, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బిజెపి సర్కార్ అని మానకొండూరు మండల బిజెపి అధ్యక్షుడు కంది రాజిరెడ్డి ఆదివారం అన్నారు. ఢిల్లీ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో బిజెపి ఘన విజయం సాధించడం పట్ల మండలంలో బిజెపి నేతలు సంబరాలు నిర్వహించుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి ఢిల్లీ ప్రజలు ఇష్టమైన గాడిద గుడ్డు చేతికి ఇచ్చారని ఎద్దేవా వేశారు. పదేళ్లుగా ముఖ్యమంత్రిగా కేజ్రీవాల్ చేసిన అవినీతికి ప్రజలు బుద్ధి చెప్పి ఓడించారని తెలిపారు. నరేంద్ర మోడీ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ప్రజలు బిజెపికి మద్దతు పలికి విజయాన్ని అందించారన్నారు. కాంగ్రెస్ పార్టీని తెలంగాణలో భూస్థాపితం చేయడమే బిజెపి లక్ష్యమన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం పక్కా అన్నారు.

## వసతి గృహాల్లోని విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**-విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి**

**-ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలి**

**-జగిత్యాల జిల్లా అదనప కలెక్టర్ గౌతమ్ రెడ్డి**





**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

అధికారులు వసతిగృహాల్లోని విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు నాణ్యమైన భోజనం అందజేయాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి పేర్కొన్నారు జగిత్యాల పట్టణములోని జ్యోతిబా ఫూలే గురుకుల కళాశాలను ఆదివారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి తనిఖీ చేశారు. హాస్టల్, తరగతి గదులు, నివాస గదులు, మరుగుదొడ్లు పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కొత్త కామ న్ డైట్ ప్రకారం భోజన వసతి కల్పించడం పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం జిల్లా అదన పు కలెక్టర్ గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి వసతి గృహం లోని విద్యార్థులపై సంబంధిత అధికారులు ,వార్డెన్లు ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు నాణ్యమైన భోజనం మోలిక వసతులు కల్పించాలని పేర్కొన్నారు. అలాగే విద్యాబోధనలో విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చి తీద్దాల ని ఉన్నత మార్కులు సాధించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు వ్యాయామం కూడా చేయించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. త్వరలోనే వార్షిక పరీక్షలు ఉన్నందున విద్యార్థులు కు ప్రత్యేక తరగతులు నిర్వహించి ,అన్ని తరగతుల విద్యార్థులు 100శాతం రిజల్ట్ వచ్చేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు పై ఉన్నదని పేర్కొన్నారు.సంబంధిత గురుకుల పాఠశాల ఇన్చార్జి అధికారికి హాస్టల్ నిర్వహణపై పలు సూచనలు చేశారు. సంబంధిత జిల్లా అధికారికి హాస్టల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ వార్డెన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మార్నింగ్ వాకర్స్ ని కలిసిన బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

బిజెపి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి,టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య లు ఆదివారం కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కాలేజీలో మార్నింగ్ వాకర్స్ ను కలిసి, జరగబోయే ఎన్నికల్లో బిజెపికి సపోర్ట్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రులు , ఉద్యోగ ఉపాధ్యాయులు నుండి మంచి రెస్పాన్స్ వస్తుందన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ లకు అవకాశం ఇస్తే వాళ్లు ఏమి చేయలేదనే భావన పట్టబద్రుల్లో, టీచర్స్ లో ఉందన్నారు. అధికారంలో లేకపోయినా ఇక్కడ పట్టభద్రుల, విద్యారంగా , ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల కోసం కొట్లాడింది బిజెపి అని అన్నారు.అందుకే పట్టభద్రులు టీచర్స్ బిజెపి వైపు చూస్తున్నారన్నారు. పట్టభద్రులు టీచర్స్ బిజెపి పట్ల చూపుతున్న ఆదరణ విశ్వాసాన్ని మరింత పెంచుకోవడానికి ప్రయత్నిస్తామన్నారు. పట్టభద్రులు, టీచర్స్ తమ మొదటి ప్రాధాన్యత ఓటును బిజెపికి వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, వైద రామానుజన్ , బండ రమణారెడ్డి, పాదం శివరాజ్, ఉప్పరపల్లి శ్రీనివాస్, రాగి సత్యనారాయణ , కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఢిల్లీ లో బీజేపీ విజయం పై హర్షం చిగురుమామిడి లో భారతీయ జనతా పార్టీ సంబరాలు

చిగురుమామిడి, ప్రభాత వార్త

ఢిల్లీ లో బీజేపీ విజయం సాధించిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ చిగురుమామిడి మండల పార్టీ అధ్యక్షులు పోలోజు సంతోష్ ఆధ్వర్యంలో మండల కేంద్రం లో శనివారం రోజున బాణసంచా కాల్చి స్వీట్లు పంచి



సంబరాలు జరుపుకోవడం జరిగింది. పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్, పోలోజు సంతోష్ మాట్లాడుతూ దాదాపు 27 సంవత్సరాల తర్వాత ఢిల్లీ రాష్ట్రం లో మళ్ళీ భారతీయ జనతా పార్టీ అధికారం లోకి రావడం సంతోషంగా ఉందని అక్కడి ప్రజలు



అరవింద్ కేజ్రీవాల్ అవినీతి పాలనకు చరమ గీతం పాడి నరేంద్ర మోదీ నాయకత్వాన్ని కోరుకున్నారని, తెలంగాణ రాష్ట్రంలో కూడా రానున్నది బీజేపీ ప్రభుత్వమేనని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మాజీ మండల అధ్యక్షులు అప్ప రవీందర్, బుద్దార్తి మహేందర్, పన్యాల శ్రీధర్ రెడ్డి, కంది శంకర్, జిల్ల శ్రీనివాస్, పెనుకుల సంపత్ లోకిని ఆంజనేయులు, బాలయ్య, పింగిలి రాంరెడ్డి, శ్యామకూర మోహన్ రెడ్డి, గండె చిరంజీవి, తులాయిల వెంకటేష్, శ్యామకూర శేఖర్ రెడ్డి, దొంత కరుణాకర్, నక్క రాజేందర్, బొమ్మగాని మధు, పెసరి హరీష్, సాయి, బీజేవైఎం నాయకులు బొల్లి రమేష్, సిద్దెంకి అనిల్, అనిల్ పాల్గొన్నారు.

## మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా పోలు స్వప్న

చిగురుమామిడి, ప్రభాత వార్త

శుక్రవారం రోజున హైదరాబాద్ గాంధీ భవన్ లో మహిళా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి చేతుల మీదుగా చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మొదటి నుండి కష్టపడ్డారని గుర్తించి రెండవసారి కూడా చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలుగా పోలు స్వప్న ను నియమించినట్లు వారు తెలిపారు. ఇట్టి పదవి నియమకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మమంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా అధ్యక్షులు మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ, చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకి, నాయకులకు, కార్యకర్తలకు పోలు స్వప్న కృతజ్ఞతలు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో చిగురుమామిడి మండలం లో ఎక్కువ సంఖ్యలో సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలను గెలిపించడం కోసం తనవంతుగా కృషి చేస్తానని అన్నారు.



## తెలంగాణలో రాబోయేది బిజెపి సర్కార్..

### బీజేపీ మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి.

మానకొండూర్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బిజెపి సర్కార్ అని మానకొండూరు మండల బిజెపి అధ్యక్షుడు కంది రాజిరెడ్డి ఆదివారం అన్నారు. ఢిల్లీ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో బిజెపి ఘన విజయం సాధించడం పట్ల మండలంలో బిజెపి నేతలు



సంబరాలు నిర్వహించు కున్నారు. కాంగ్రెస్ పార్టీకి ఢిల్లీ ప్రజలు ఇష్టమైన గాడిద గుడ్డు చేతికి ఇచ్చారని ఎద్దేవా చేశారు. పదేళ్లుగా ముఖ్యమంత్రిగా కేజ్రీవాల్ చేసిన అవినీతికి ప్రజలు బుద్ది చెప్పి ఓడించారని తెలిపారు. నరేంద్ర మోడీ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ప్రజలు బిజెపికి మద్దతు పలికి విజయాన్ని అందించారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం కర్ణాటక తెలంగాణ రాష్ట్రాలలో ఎన్నికల్లో ఉచిత పథకాలను ప్రవేశపెట్టి గద్దలెక్కాక ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీని తెలంగాణలో భూస్థాపితం చేయడమే బిజెపి లక్ష్యమన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం పక్కా అన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి సిపిఐ సంపూర్ణ మద్దతు

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకటరెడ్డి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ పట్టభద్రుల కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు సిపిఐ నేతలు జాతీయ కార్యవర్గ సభ్యుడు మాజీ శాసనసభ్యుడు చాడ వెంకటరెడ్డి తెలిపారు. కరీంనగర్ నిజామాబాద్ అదిలాబాద్ మెదక్ పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలోని సిపిఐ జిల్లా



కార్యదర్శిల సమావేశం ఆదివారం కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో జరిగింది. సమావేశమునకు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేన శంకర్, ఈ.టి. నర్సింహ లు ముఖ్య అతిథులుగా హాజరై పట్టభద్రుల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నరేందర్ రెడ్డి కి మద్దతు ఇవ్వాలని రాష్ట్ర పార్టీ నిర్ణయించిన విషయాన్ని తెలియజేశారు. పార్టీ నిర్ణయం ప్రకారం పట్టభద్రుల నియోజకవర్గంలో ఉన్నటువంటి పార్టీ శ్రేణులతో పాటు పట్టభద్రులందరినీ కలిసి నరేందర్ రెడ్డి ని గెలిపించడం కోసం పార్టీ నాయకత్వం కృషి చేయాలని సూచించారు. ఈ నేపథ్యంలోనే తన గెలుపు కోసం సిపిఐ సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి సిపిఐ కార్యాలయానికి వచ్చి సమావేశంలో పాల్గొన్న వారిని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన రాష్ట్ర నాయకులు, జిల్లా కార్యదర్శులు గెలుపుకు హామీ ఇచ్చారు. సమావేశంలో సీపీఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి గుంటి వేణు, పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం. జగిత్యాల జిల్లా కార్యదర్శి వెన్న సురేష్, మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నరేందర్ రెడ్డి నామినేషన్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి నేడు(సోమవారం)నామినేషన్ వేయనున్నారు. సోమవారం ఉదయం 10:30 గంటలకు కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కాలేజి గ్రౌండ్ నుండి కలెక్టర్ వరకు భారీ ర్యాలీ గా వెళ్ళి నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో నాలుగు జిల్లాల ఇంచార్జి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క , కొండా సురేఖ జూపల్లి కృష్ణారావు, దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ , శ్రీధర్ బాబు , ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు ,గ్రంథాలయ సంస్థల అధ్యక్షుడు ,మాజీ జడ్పీటీసీలు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, నియోజవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, అనుబంధ సంఘాల అధ్యక్షుడు, ఈ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొననున్నారు. పట్టభద్రుల నియోజకవర్గంలో ఉన్న నాలుగు జిల్లాలో నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ముఖ్య నేతలు పాల్గొని విజయవంతం చేయాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# కరీంనగర్ వార్త

## జిల్లాస్థాయిలో కేంబ్రిడ్జ్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ..

మానకొండూర్, ప్రభాతవార్త:

కరీంనగర్ లోని వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో రైసింగ్ నాలెడ్జ్ ఎడిటింగ్ ఆధ్వర్యంలో అబాకాస్, వేదిక్ మ్యాస్ జిల్లాస్థాయి పోటీలు ఆదివారం నిర్వహించారు. మానకొండూరు మండల కేంద్రంలోని కేంబ్రిడ్జ్ పాఠశాల విద్యార్థులు నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలో పాల్గొని ప్రతిభను కనబరిచి ప్రథమ స్థానం అంబటి రిషిత (నాలుగవ తరగతి ), ద్వితీయ





స్థానం తల్లెంకా మయూరి (3వ, తరగతి) తృతీయ స్థానం హైఫా మెహ్నాజ్ (ఒకటవ తరగతి ) విద్యార్థులు గెలుపొందినట్లు కేంబ్రిడ్జ్ పాఠశాల ప్రిన్సిపాల్ దుంపటి శ్రీనివాస్ తెలిపారు. జిల్లాస్థాయి పోటీలో 400 మంది విద్యార్థులు పాల్గొన్న గా కేంబ్రిడ్జ్ పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయిలో ప్రతిభను కనబరిచి మొదటి మూడు స్థానాలల్లో గెలుపొందడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ దుంపటి అంజలి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## ఎక్స్ ప్లోరికలో బిన్నువ వార్షికోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ జ్యోతినగర్ లోని పారమిత ఎక్స్ ప్లోరిక పాఠశాల వార్షికోత్సవాలు పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో"బిన్నువ " అనే పేరుతో ఘనంగా ఆదివారం జరిగాయి. జీవితంలో ప్రతి దశలో ఆలోచనలు, అభిప్రాయాలు, దృక్పథాలు మారిపోతుంటాయి. బాల్యంలో పల్లవించు ఆలోచనలు, యువవయస్సులో ఏర్పడే కలలు, మధ్య వయస్సులో బాధ్యతలు, వృద్ధాప్యంలో ఉండే అంతర్గత శాంతి అన్నీ ఆలోచనల పరిణామాన్ని నిరూపిస్తాయి. "బిన్నువ" కార్యక్రమం ఈ మార్పులను ప్రతిబింబించటానికి రూపొందించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా మనిషి జీవితం యొక్క ప్రతి దశను ప్రతిబింబించేలా విద్యార్థులు సృజనాత్మక ప్రదర్శనలు, కళాత్మక నృత్యాలు, నాటకాలు, శాస్త్రీయ సంగీత ప్రదర్శనల ద్వారా తల్లిదండ్రులకు తెలియజేసారు. ఈ కార్యక్రమములో భాగంగా పాఠశాల చైర్మన్ డా .ఇ.ప్రసాద్ రావుగారు మాట్లాడుతూ "బిన్నువ" కార్యక్రమం ద్వారా విద్యార్థులకు జీవితంలో ఆలోచనల మార్పు గురించి అవగాహన కల్పించడం, వారి భావోద్వేగాలను, సృజనాత్మకతను ప్రదర్శించడానికి ఒక మంచి వేదికను అందించడం పాఠశాల ప్రధాన ఉద్దేశ్యమన్నారు. విద్యార్థులలో దృఢమైన ఆలోచనా శక్తి, సానుకూల దృక్పథం, మరియు వ్యక్తిత్వ అభివృద్ధి చాల ముఖ్యమని తెలిపారు . వార్షికోత్సవ వేడుకల్లో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, రశ్మిత ,ప్రాచి ,అనుకర్ ,వినోద్ రావు ,రమణ ,వి యు యం.ప్రసాద్ ,హనుమంతరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శర్మిష్ఠ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు...





## నేటి నుంచి భాగ్యనగర్ బంద్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

భాగ్య నగర్ ఎక్స్‌ప్రెస్ 11 రోజుల పాటు నిలిచిపోనుంది. 3 వ లైన్ పనుల కారణంతో సికింద్రాబాద్ - కాగజ్ నగర్ మధ్య నడిచే ఈ రైలు రాకపోకలను ఈ నెల 10 నుంచి 21 వరకు నిలిపివేశారు. కావున కమలాపూర్ మండలంలోని ప్రజలందరూ ఇట్టి విషయాన్ని గమనించగలరని రైల్వే అధికారులు తెలిపారు. సికింద్రాబాద్ నుంచి కాజీపేట, ఉప్పల్, జమ్మికుంట, పొత్కపల్లి, పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల, కాగజ్ నగర్ మార్గాల్లో వేలాది మంది ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారస్తులు రైళ్లపై ఆధారపడతారు. రద్దుతో ఈ మార్గాల్లో ప్రయాణం చేసే వారిపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది.

## ఉప్పల్ ను మండలంగా ప్రకటించకుంటే ఎన్నికలను బహిష్కరిస్తాం

### -- ఉప్పల్ గ్రామస్తులు

కమలాపూర్, ప్రభాత వార్త:

ఉప్పల్ ను మండలంగా ప్రకటించకుంటే రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తామని ఉప్పల్ గ్రామస్థులు హెచ్చరించారు. హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ ఉప్పల్ ను మండలంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ




అక్కడి గ్రామస్తులు, నాయకులు, మండల సాధన సభ్యులు కలిసి 5వ రోజు హుజురాబాద్ - పరకాల ప్రధాన రహదారిపై కన్నూరు క్రాస్ రోడ్ వద్ద గ్రామస్తులు ధర్నా, రాస్తారోకో నిరసన చేపట్టారు. ఉప్పల్ చుట్టూ ఉన్న వివిధ గ్రామాలను కలిపి ఉప్పల్ ని కొత్త మండలంగా ప్రకటించాలని ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తమ డిమాండ్ నెరవేరకపోతే వారు రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తామని ఉప్పల్ గ్రామస్థులు హెచ్చరించారు. ఉప్పల్ మేజర్ గ్రామ పంచాయతిని మండలంగా ప్రకటించేందుకు అవసరమైన అన్ని అర్హతలు ఉన్నాయని పేర్కొంటూ ప్రభుత్వం వెంటనే ఉప్పల్‌ను కొత్త మండలంగా ప్రకటించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్ల తమ ఆకాంక్షను నెరవేరుస్తూ ఉప్పల్ ను వెంటనే మండలంగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత

### -- వొడితల ప్రణవ్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త;

గ్రామాల్లోని క్రీడాకారులను వెలికితీసేందుకు ఆర్ఆర్ లాంటి క్రికెట్ టోర్నమెంట్ లు ఉపయోగపడతాయని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన ఫైనల్ మ్యాచ్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులను అభినందించి, బహుమతులను అందజేశారు. హోరాహోరీగా తలపడిన ఫైనల్ మ్యాచ్ లో విజేతగా కరీంనగర్ జట్టు, రన్నర్ గా హుజురాబాద్ జట్లు నిలిచాయి. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ క్రీడలకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, యువకుల్లో క్రీడ నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఇలాంటి టోర్నమెంట్ మరెన్నో నిర్వహించాలని, దానికి నా వంతు సహాయ, సహకారాలు అందజేస్తానని తెలిపారు. క్రికెట్ తో పాటు ఇతర క్రీడలకు మరింత ప్రోత్సాహం అందజేస్తామని తెలిపారు. టోర్నమెంట్ లో పాల్గొన్న ప్రతి క్రీడకారున్ని ప్రణవ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్ సేఫ్టీపై ప్రయాణీకులు, డ్రైవర్ లకు అవగాహన

### -- సబ్ ఇన్స్పెక్టర్ వీరభద్ర రావు

కమలాపూర్, ప్రభాత వార్త:

ఆదివారం కమలాపూర్ మండలంలోని భీంపెల్లి క్రాస్ వద్ద ఆటోట్రక్ వాహనంలో ప్రయాణిస్తున్న మహిళా ప్రయాణీకులతో రహదారి భద్రత గురించి సబ్ఇన్స్పెక్టర్ ఈ. వీరభద్ర రావు అవగాహన కల్పించారు. కమలాపూర్ మండలంలోని భీంపల్లి క్రాస్ వద్ద ఆ సమయంలో విధుల్లో ఉన్న సబ్ ఇన్స్పెక్టర్ మహిళా ప్రయాణీకులు ఆటో ట్రాలీ లో అసురక్షిత పద్ధతిలో కూర్చొని ప్రయాణిస్తున్న వారిని గమనించాడు. అతను వెంటనే



వాహనాన్ని ఆపి, రహదారి భద్రత యొక్క ప్రాముఖ్యత గురించి డ్రైవర్ , ప్రయాణీకులకు అవగాహన కల్పించాడు. వ్యవసాయ కార్మికుల భద్రత గురించి ఆందోళన చెందుతున్న ఎస్ఐ వీరభద్ర రావు ఆటోలలో రద్దీ ప్రమాదాల గురించి హెచ్చరిక జారీ చేశారు. కార్మికులు అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటే పనికి బయటికి రవాణా చేయడానికి బస్సులను ఉపయోగిస్తే ప్రమాదాలను నివారించవచ్చని ఆయన కూలీ ప్రయాణికులకు వివరించి చెప్పారు. వ్యవసాయ కార్మికులకు భద్రతకు అధిక ప్రాధాన్యత ఉండాలని, ట్రాలీ ఆటోలలో ప్రయాణించవద్దని, బస్సులలో ప్రయాణించాలని కార్మికులను ప్రోత్సహించాడు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, గూడ్స్ ట్రాలీలో ప్రయాణికులను తీసుకువెళ్లొద్దని, తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ఆటో డ్రైవర్ లకి సూచించారు. వ్యవసాయ కార్మికులను ట్రాలీలలో, ఆటోలలో తీసుకువెళ్లినట్లయితే డ్రైవర్లు, ఓనర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వీరభద్ర రావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## బిసి లను నమ్మించి మోసం చేస్తున్న రెడ్డి కాంగ్రెస్

### -- జక్కే వీరస్వామి గౌడ్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

సమగ్ర కులగణనలో బిసి లు 46 శాతం ఉన్నట్టుగా సర్వే ఫలితాలు చూపటం పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయని, 2014 లో గత ప్రభుత్వం 52 శాతం ఉన్నట్టుగా అధికారికంగా ప్రకటించకున్న సర్వే రిపోర్ట్ గణంకాలు చెబుతుంటే 2024 లో 46 శాతం ఉన్నట్టు బిసి జనాభాను తగ్గించి చూపటం బిసి లను రాజకీయంగా అణిచివేయాలనే కుట్ర జరుగుతోందని సర్వాయిపాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామి గౌడ్ తెలిపారు. గత పది సంవత్సరాల్లో బిసి జనాభా దాదాపు 5 శాతం పెరిగిందని, అగ్రకులాల జనాభా పెరుగకున్న 2 శాతం పెరిగినట్టుగా తప్పుడు సర్వేలు చూపి ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ కాపాడుకోవడానికి బిసి లను బలిపశువులను చేస్తున్నారని అన్నారు.



## వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ సంస్థ జిల్లా కార్యదర్శిగా అంబాల రాజ్ కుమార్

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ సంస్థ కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల రాజ్ కుమార్ ను నియమిస్తూ వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ సంస్థ ఫౌండర్/ఛైర్మన్ డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి సమావేశంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అంబాల రాజ్ కుమార్ మాట్లాడుతూ వినియోగదారులను మేల్కొలిపే దిశగా పని చేస్తానని, ప్రజలను అప్రమత్తం చేసేలా కార్యక్రమాలు నిర్వహిస్తానని ఆయన తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.






## 1983 - 84 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

గత 40 సంవత్సరాల క్రితం కలిసి చదువుకున్న విద్యార్థులు సుదీర్ఘకాలం అనంతరం ఒకే వేదికపై కలుసుకొని తన మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. జమ్మికుంట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1983 - 84 బ్యాచ్ కి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం, ఐదవ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం జమ్మికుంట



పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరుపుకున్నారు. పూర్వ విద్యార్థులు తమ బాల్య మిత్రులను, ఉపాధ్యాయులను కలుసుకోవడంతో చిన్ననాటి వింతలు, విశేషాలు, ఆడిన ఆటలు, పాడిన పాటలు, చిలిపి చేష్టలు నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయ పలకరింపులతో ఆనందంగా గడిపారు. పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పి పాఠాలు బోధించి మార్గ దర్శకులుగా నిలిచిన ఆనాటి గురువులు రాఘవులు, విద్యాసాగర్, శంకరయ్య లను ఆహ్వానించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. 1983 - 84 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాల్య మిత్రుల సేవా సమితి ప్రతినిధులు ఆకినపెల్లి సంపత్, ముకిరాల సంపత్ రావు, మంద వెంకటరెడ్డి, కనుమల్ల గణపతి, వట్టేపల్లి శ్రీనివాస్, గుండా సురేందర్, బత్తిని సాంబయ్య, ఎదులాపురం నరేందర్, వట్టెపల్లి ప్రకాష్, మట్ట వాసుదేవ రెడ్డి, గుడిమల్ల బలరాం, రావికంటి అశోక్, చెన్నవేన సమ్మయ్య, ఉమ్మగాని వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులకు నివాళులు

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామం కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు సీనియర్ నేత కుస రవీందర్ తండ్రి కుస రామస్వామి మరణించడంతో ఆదివారం మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నీలోజిపల్లి లోని వారి నివాసానికి వెళ్లి కుస రామస్వామి కి నివాళులు అర్పించారు. అనంతరం కుస రవీందర్ ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అనుముల హరికృష్ణ, నాగుల వంశీ గౌడ్, గూడ శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, పెంతల మహేందర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# తనను నమ్ముకున్న వాళ్ల కొరకు ఎంత కష్టమైన పని చేస్తా

**- రెండున్నర కోట్లతో శాస్త్రి నగర్ ను అభివృద్ధి పరుస్తా**
**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**





సుల్తానాబాద్ ప్రభాతవార్త: తనను నమ్ముకున్న వాళ్ళ కొరకు ఎంత కష్టమైనా పనిచేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ సర్పంచి , కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయిరి పద్మ మహేందర్ ఆధ్వ ర్యంలో శాస్త్రి నగర్ లో ఏర్పాటుచేసిన అభినం దన, కృతజ్ఞత, ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ శాస్త్రి నగర్ లోని ప్రజల కోరిక మేరకు 278 సర్వే నంబర్ లో ఉన్న 30 గుంటల భూమిని 229 సర్వేనెంబర్ లోకి బదిలీ చేశానని స్థానికుల ఇండ్ల ముందు కేటాయించబడి ఉన్న ఇట్టి స్థలాన్ని మరోచోటికి మార్చుతానని గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకోవడమే తన విధానమని, శాస్త్రి నగర్ లో రూ.2.50 కోట్లతో అభివృద్ధి పనులను దశలవారీగా చేపట్టడం జరుగుతుం దన్నారు. 278 సర్వే నంబర్ లోని స్థలాన్ని ప్రజా అవసరాల కోసమే వినియోగించడం జరుగుతుందని స్పష్టం చేశారు. మాజీ సర్పంచ్ సాయిరి పద్మ, మార్కెట్ కమిటీ మాజీ సాయిరి మహేందర్ దంపతుల ఆధ్వర్యంలో శాస్త్రి నగర్ వాసులు ఎమ్మెల్యే ను ఘనంగా సత్కరించారు. ప్రజల కష్టాలను తమ కష్టంగా భావించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే విజ్ఞన్న పనితీరుకు ఆకర్షితులై శాస్త్రి నగర్ కు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి విజయ రమణారావు సమక్షంలో బండ రంగస్వామి, బండ నాగరాజు, బండ రాజ్ కుమార్, నక్కల రమేష్, కూకట్ల దేవేందర్, కూకట్ల తిరుపతి, బండ శ్రీనివాస్, రేవెల్లి శివాజీ, పర్వతం శేఖర్, బండ శంకర్ తదితరులు చేరగా ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, గాజుల లక్ష్మి రాజమల్లు, శ్రీగిరి శ్రీనివాస్, వేగోళం అబ్బయ్య, చిలుక సతీష్, సామ రాజేశ్వర్ రెడ్డి, బండ గోపాల్, గందే రాజు, బండ తిరుపతి, ఎండి రఫిక్, రాజయ్య, కుమార్, కిషోర్, అంతటి లక్ష్మణ్, దున్నపోతుల మధు, సముద్రాల విష్ణు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక జీవన శైలిలలో ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి

**బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



యువత, మహిళలు, ఉద్యోగస్తులు నేటి ఆధునిక జీవన క్శెలిలో ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఆరోగ్యమే అస్కలెన సంపద అని బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి అన్నారు. ఎన్టీపీసీ ఎఫ్‌సిఐ ప్రాంతంలోని ఫిట్‌నెస్ సెంటర్ ట్రూ ఫిట్ జిమ్ ఆధ్వర్యంలో 3కె రన్‌ను ఆదివారం నిర్వహించారు. ఆరోగ్య పరిరక్షణ, ఫిట్‌నెస్‌పై అవగాహన పెంపొందించడం కోసం ట్రూ ఫిట్ జిమ్ నిర్వాహకులు షకీల్, ముజామిల్, దాసరి రాజలింగు, ఫక్రుద్దీన్ నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి మాట్లాడుతూ నిత్యం వ్యాయామం, నడక, జిమ్ వంటి శారీరక కార్యకలాపాలను అలవాటు చేసుకుంటే ఆరోగ్యంగా జీవించవచ్చని తెలిపారు. నేటి యువత మాదక ద్రవ్యాలకు బానిసలవుతూ భవిష్యత్తును నాశనం చేసుకునే ప్రమాదంలో ఉన్నారని ఆవేదన చెందారు. యువతే దేశ భవిష్యత్తు అని, వారికి సరైన మార్గనిర్దేశం చేస్తేనే బలమైన సమాజం ఏర్పడుతుందని అన్నారు. అందుకే ప్రతి తల్లిదండ్రి, ఉపాధ్యాయుడు, సమాజంలోని పెద్దలు బాధ్యతగా వ్యవహరించి యువతని డ్రగ్స్ నుంచి కాపాడాలని కోరారు. ఈ తరహా కార్యక్రమాలు ప్రజల్లో ఫిట్‌నెస్ పట్ల ఆసక్తిని పెంచుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గసిగంటి సుధాకర్, రాఘవరెడ్డి, సింగం కిరణ్, ఆముల సరణ్, తాజ్, అశోక్, ఆసీఫ్, మజీద్, సలీం, గౌస్, శ్రీకాంత్, ప్రణయ్, సనత్, వినయ్, సమీరా, అంజలి, గాయత్రి, నీలోఫర్, హుదా, తపస్వీ, మంజు, అతీయా తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ ప్రవక్త ఆచరణ గొప్పది

గోదావరిఖని, ప్రభాతవార్త. సమాజ హితాన్ని బోధించిన మహమ్మద్ ప్రవక్త ఆచరణ గొప్పదని, సమాజంలో ఐక్యత, శాంతి, సామరస్యం, సోదర భావాన్ని పెంపొందించేందుకు జామా మసీద్ హైలే అదిష్ మజీద్ కమిటీ పని చేస్తుందని ముస్లిం పెద్దలు అన్నారు. గోదావరిఖని అశోక్ నగర్‌లో గల జామా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం విజిట్ అవర్ మసీద్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ఇస్లాం, ముస్లింల పట్ల ఉన్న అపోహలను తొలగించేందుకు విజిట్ అవర్ మసీదు కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు. అనంతరం దళిత, బహుజన, అణగారిన వర్గాల కోసం పనిచేస్తున్న ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులను మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు, పెద్దపల్లి సెషన్ కోర్టు, ప్రభుత్వ న్యాయవాది మారే కిషోర్, సీనియర్ జర్నలిస్టు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేష్ బాబు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎండి.నవాబ్‌లకు వారు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జామా మసీదు హైలే అదిత్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ రాహు, ముస్లిం పెద్దలు అబ్దుల్లా జావేద్ ఎస్‌కె.ఫారూఖ్, అబ్దుల్ అదీ ఫయాజ్ హకీమ్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.



# పాతపద్ధతిలోనే ఎస్‌డిఎల్‌సిఇ కేంద్రాన్ని కొనసాగించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న దూర విద్య అధ్యయన కేంద్రం (ఎస్‌డిఎల్‌సిఇ)ను పాత పద్ధతిలోనే కొనసాగించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్‌లను ఒక ప్రకటనలో కోరారు. గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ అధ్యయన కేంద్రం గత 26 సంవత్సరాలకు పైగా విజయవంతంగా కొనసాగుతున్నదని ఆయన అన్నారు. యుజిసి నిర్ణయంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని 21 సెంటర్లలో పని చేస్తున్న దాదాపు 50 మంది కౌన్సిలర్లు, సిబ్బంది, ఉపాధి కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడే అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఉన్న స్టడీ సెంటర్లలో విద్యను అభ్యసించాలంటే చాలా దూరం వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆయన అన్నారు. దాదాపు 40 నుండి 70 కిలోమీటర్ల దూరంలో కెయు పరిధిలో నడుస్తున్న మూడు జిల్లాల్లో దూరవిద్య అధ్యయన కేంద్రాలు ఉన్నాయని, విద్యార్థులను, నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకొని గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలోనే పాత పద్ధతి లాగా ఈ అధ్యయన కేంద్రాన్ని యథావిధిగా కొనసాగించాలని కోరారు.

# అత్యంత శోభాయ మానంగా రామయ్య నిత్య కళ్యాణం

భద్రాచలం కల్చరల్ ప్రభాత వార్త :

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో శనివారం స్వామివారికి అత్యంత శోభాయమానంగా నిత్య కళ్యాణం వైదిక పెద్దలు నిర్వహించారు. ముందుగా కోవెల తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ అభిషేకం నిర్వహించారు.




# బ్రాస్ బ్యాండ్ అధ్యక్షునిగా బూర్గు శ్రీకాంత్

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



బ్రాస్ బ్యాండ్ వర్కర్స్ యూనియన్ మండల నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా బూర్గు శ్రీకాంత్ గౌడ్, గౌరవ అధ్యక్షునిగా పారుపల్లి గుణపతి, ఉపాధ్యక్షులుగా కొత్తూరి చంద్ర బాలయ్య, కాలువల సమ్మయ్య, కార్యదర్శిగా ఎండి జహంగీర్, సలహాదారుడిగా మొండయ్య గౌడ్, సహాయ కార్యదర్శిగా మైలారం సంపత్ కోశాధికారిగా గోపాల్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా గుర్రం రాజేశం ,రవి ,మోహన్, శ్రీను లను జిల్లా అధ్యక్షుడు రాజయ్య ఆధ్వర్యంలో ఎన్ను కున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన

**-పేద ప్రజలకు సురక్ష ఆసుపత్రి ఉచిత వైద్య సేవలు**

**-ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన అమరగాని ప్రదీప్ కుమార్‌కు అభినందనలు**

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో కరీంనగర్ లోని సురక్ష హాస్పిటల్ వారిచే నిర్వహించిన ఉచిత ఎముకల వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది.పెద్ద ఎత్తున ప్రజలు సద్వినియోగం చేసుకున్నారని మెడికల్ క్యాంప్ నిర్వాహకులు అమరగాని ప్రదీప్ కుమార్ తెలిపారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించాలనేదే తమ లక్ష్యమని, ప్రతీ ఆదివారం తమ సురక్ష ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని దానిలో భాగంగా ఆదివారం రోజున జూలపల్లి లో నిర్వహించిన ఈ శిబిరానికి అపూర్వ స్పందన లభించిందని డాక్టర్ చొక్కారపు రాము సంతోషం వ్యక్తం చేశారు. తమ ఆహ్వానాన్ని మన్నించి మా గ్రామ ప్రజలకు విశేష వైద్య సేవలు అందించినందుకు సురక్ష ఆసుపత్రి అధినేత డాక్టర్ చొక్కారపు రాము కి క్యాంపు నిర్వాహకులు ప్రదీప్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సురక్ష హాస్పిటల్ అడ్మిన్ ముద్దసాని హరికృష్ణ,ఆసుపత్రి సిబ్బంది, బిజెపి నాయకులు పెద్దోళ్ళ అయిలయ్య,కొమ్మ ఐలయ్య, మేరుగు కనకయ్య,కోడూరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా ఎన్నిక

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనికి చెందిన బెండే నాగభూషణం గౌడ్ తెలంగాణ కన్స్యూమర్ ఫోరం జిల్లా అధ్యక్షునిగా ఎన్నిక య్యారు. గోదావరి ఖనిలో జరిగిన ప్రత్యేక సమావేశంలో తెలంగాణ కన్స్యూమర్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు అంబు రాథోడ్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా బెండే నాగభూషణం గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేణుగోపాల్ హాజరై నాగభూషణం గౌడ్‌ను ప్రతిపాదించారు. అదేవిధంగా జిల్లా కమిటీలో వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మేకల తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా రాజయ్య, కార్యదర్శిగా సంపత్, కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా తనను ఏకగ్రీవంగా ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షుడు రాథోడ్‌కు, రాష్ట్ర నాయకులకు నాగభూషణం గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ప్రజలలో ప్రశ్నించే తత్వం ఉండాలని, ఏ వస్తువు ఉన్న బిల్లు తీసుకోవాలని, కన్స్యూమర్‌కు అన్యాయం జరిగితే తాము బాసటగా ఉంటామని నాగభూషణం గౌడ్ అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు సరస్వతీ, రవిచంద్ర తదితరులున్నారు.

# ఆదర్శ పాఠశాలల్లో నాణ్యమైన విద్య బోధన



**కార్పొరేట్ కుదీటుగా ఫలితాలు ..**
**దరఖాస్తుల ఆహ్వానం..**
**దరఖాస్తు గడువు ఫిబ్రవరి 28..**
**ప్రిన్సిపల్ నిమ్మల సుధాకర్**

**చొప్పదండి ప్రభాతవార్త** ఆదర్శ పాఠశాల కళాశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని మండల పరిధిలోని రుక్మాపూర్ ఆదర్శ పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ నిమ్మల సుధాకర్ తెలిపారు తమ పాఠశాలలో ఫలితాలు కార్పొరేట్ పాఠశాలలకు కళాశాలలకు దీటుగా ఉంటున్నాయని అన్నారు తమ పిల్లలను తమ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు ఈ మేరకు ఆయన ప్రైవేట్ పాఠశాలల తరహా లో కరపత్రాలను ముద్రించి ఆదర్శ పాఠశాల లో ప్రవేశాలు తీసుకోవాలని కోరుతున్నారు ఈ సందర్భంగా ఆయన ప్రభాత వార్తతో మాట్లాడారు ఈ నెల 28 లోగా ప్రస్తుతం ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఆరో తరగతిలో ప్రవేశాలను కోరుతూ దరఖాస్తులను ఆన్లైన్ పద్ధతిలో చేసుకోవాలని సూచించారు ఆరవ తరగతిలో 100 ఖాళీలు ఉన్నాయని తెలిపారు 7 నుండి 10 తరగతుల వరకు ఏర్పడిన ఖాళీలకు కూడా దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు ఏప్రిల్ 3న దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు ఫిబ్రవరి 13న విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు 6 తరగతి విద్యార్థులకు ఉదయం 10 నుండి 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని 7నుండి 10 తరగతుల విద్యార్థులకు మధ్యాహ్నము రెండు గంటల నుండి నాలుగు గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు తమ పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్ సౌకర్యం అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఉందని తెలిపారు విద్యార్థులందరికీ ఉచితంగా పుస్తకాలు నోటు పుస్తకాలు ఏకరూప దుస్తులు అందజేస్తున్నామని తెలిపారు 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదివే బాలికలకు ఉచిత హాస్టల్ సౌకర్యం ఉందని తెలిపారు అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు విద్యార్థులకు త్రిబుల్ ఐటీ ఐఐటి నీట్ తదితర పోటీ పరీక్షల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు ఈ అవకాశాన్ని మండలంలోని విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు కరపత్రాలను ముద్రించి ప్రవేశాలు కోరుతూ ప్రచారం చేస్తున్న ఆదర్శ ప్రిన్సిపల్ సుధాకర్ను పలువురు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు

## ఉత్తమ గాయకుడు చీకట్ల లచ్చయ్యకు ఘనసత్కారం

చొప్పదండి ప్రభాతవార్త



కరీంనగర్ లో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో చొప్పదండి హనుమాన్ భజన మండలి సభ్యుడు, ఉత్తమ గాయ కుడు చీకట్ల లచ్చయ్యను ఆదివారం మెమెంటో తో ఘనంగా సత్కరించారు. బ్రహ్మోత్సవాల కల్చరల్ ప్రోగ్రామ్ ఇంచార్జ్ గోకుల ప్రసాద్ మెమెంటో బహుకరించారు వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన భజన కార్యక్రమాల్లో వేములవాడ హనుమాన్ భజన మండలి, సుందర చైతన్య భజన మండలి కరీంనగర్ భక్తులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కల్చరల్ ప్రోగ్రామ్ ఇంచార్జ్ ప్రసాద్ మాట్లాడుతూ అయోధ్య రామ మందిరం, నమో వెంకటేశా నమో శ్రీనివాసా, శ్రీకృష్ణ పరమాత్మపై చీకట్ల లచ్చయ్య పాడే పాటలు హృదయానికి హత్తుకుంటాయని ప్రశంసించారు. కార్యక్రమంలో ఆయా భజన మండలిల సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఉడుత శంకరయ్య విద్యారంగ సేవలు ప్రశంసనీయం

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణానికిచెందిన ఉడుత శంకరయ్య విద్యారంగానికి అందించిన సేవలు అత్యంత ప్రశంసనీయమని పలువురు ఆయన సేవలను కొనియాడారు శంకరపట్నం మండల పరిధిలోని ఆముదలపల్లిలో ఎంపీ యుపిఎస్ లోఉపాధ్యాయునిగా సేవలందించి ఉద్యోగ విరమణ చేశారు ఈ నేపథ్యంలో చొప్పదండి పట్టణంలోని వైశ్య భవన్ లో పలువురు పట్టణానికి చెందిన వారు ఆయనను ఘనంగా సన్మానించారు గత 23 సంవత్సరాలుగా విద్యారంగానికి ఎన్నో సేవలందించి ఎందరో విద్యార్థులను అత్యున్నతులుగా తీర్చిదిద్దారని పలువురు పేర్కొన్నారు ఉద్యోగం పొందకముందు చొప్పదండి పట్టణంలో ట్యూషన్ సెంటర్లను నడిపించి ఎందరికో విద్యాబుద్ధులు నేర్పించాలని గుర్తు చేశారు రామకృష్ణ సేవాసమితి లైన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి పిరమిడ్ స్పిరిచువల్ సైన్స్ మూమెంట్ స్వచ్ఛంద సంఘాల నాయకులు పాల్గొని ఆయనను ఘనంగా సన్మానించారు

## ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య

గంగాధర.. ప్రభాత వార్త



మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రాజ కుమార్ పటేల్ ఇతని వయస్సు 25 సంవత్సరాలు గత కొద్దికాలంగా గంగాధర మండలంలోని ఒద్యారం గ్రామ శివారులో గల ఎస్వీజీ గ్రానైట్ క్వారీలో కూలిగా పనిచేస్తున్నాడు. ఇట్టి పని ఇష్టం లేక ఇంటికి వెళ్తానని తన తల్లిదండ్రులకు ఫోన్ చేయగా అక్కడే ఉండి పని చేయాలని ఇంటికి రావద్దని చెప్పగా మనస్తాపం చెంది తను ఆదివారం ఉదయం 6 గంటలకు ఎవరు లేని సమయంలో క్వారి దగ్గర ఉన్న వేప చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తమ్ముడు కన్యలాల్ పటేల్ ఫిర్యాదు మేరకు దరఖాస్తు తీసుకొని కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించామని ఎస్ఐ తెలిపారు.

## మల్యాల జామ మసీద్ అధ్యక్షునిగా ఎన్నికైన షేక్ బాబు.

మల్యాల , ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రంలోని జామా మసీదు అధ్యక్షునిగా షేక్ బాబు ఎన్నికయ్యారు, ఈ మేర కుమల్యాల మండల ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నికలను నిర్వహించారు, మండల ముస్లిం కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రిజ్వాన్ సిద్ధికి, కోశాధికారి ఉస్మాన్ బేగ్ పర్యవేక్షణలో జరిగిన ఎన్నికలలో, అధ్యక్షునిగా ఎన్నికైన షేక్ బాబు ను జామ మసీదులో ముస్లిం కమిటీ సభ్యులు శాలువాతో సన్మాన్నిచారు కార్యక్రమంలో మోయిన్ బేగ్, షేక్ సాజిద్,అబ్దుల్ కరీం, వాగ్దేవి పాఠశాల ఉపాధ్యా యులు యూసుఫ్,రిటైర్డ్ ఉద్యోగి షఫీఉద్దీన్, అజీమ్ ఖాన్, రఫీ ఉల్లా, మహబూబ్, షౌకత్, షఫీ, అయుబ్, సోహెల్, ఆసిఫ్ బేగ్, మహమ్మద్ రిజ్వాన్, సాజిద్ బేగ్, మొహసిన్, షాను, చాంద్ పాష, అంజాత్ ఖాన్, అఖిల్ బేగ్, మాజీద్ ఖాన్, ఆదిల్ బేగ్, ఇక్బాల్, అహ్మద్, ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చొప్పదండి ప్రభాతవార్త** చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో 2023 24 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా తమకు విద్య బోధన చేసిన ఉపాధ్యాయులను ఆహ్వానించి వారిని ఘనంగా సన్మానించారు ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమ విద్యార్థులు ఉన్నతులుగాఎదిగినప్పుడే తమకు సంతృప్తి ఉంటుందని అన్నారు 20 వసంతాలు పూర్తి అయిన కూడా విద్యార్థులు ఉపాధ్యాయులను మరచిపోకుండా ఆహ్వానించడం వారి క్రమశిక్షణకు నిదర్శనమని అన్నారు ఈ సందర్భంగా పలు విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధించిన విద్య వలెనే తాము సమాజంలో తలెత్తుకొని బతుకుతున్నామని అన్నారు ఆనాటి తీపి గుర్తులను గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# చొప్పదండి వార్త



## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత

మల్యాల, ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని ఆదివారం సాయంత్రం జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దర్శించు కున్నారు, ఈ సందర్భంగా ఆల అర్చకులు స్వాగతం పలికి ఆలయంలో శ్రీ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం బేతాళ స్వామి వారి ఆలయానికి వెళ్లి దర్శించుకున్నారు, ఆలయ అర్చకులు శ్రీ స్వామివారి సన్నిధిలో తీర్థ ప్రసాదాలను అందించి స్వామివారి ఆశీర్వాదాలు అందించారు, కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, జగిత్యాల జెడ్పి మాజీ చైర్మన్ దావ వసంత, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, నాయకులు రామ్మోహన్ రావు, సాగర రావు, కృష్ణారావు, ప్రశాంతి, పలువురు జగిత్యాల మల్యాల కోడి మ్యాల మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలుగా చిలుముల స్వప్న నియామకం

చొప్పదండి ప్రభాతవార్త



మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఆర్నకొండ గ్రామానికి చెందిన చిలుముల స్వప్న రెండవసారి ఎన్నికైనారు. ఈ మేరకు హైదరాబాద్ లో నిర్వహించిన మహిళా కాంగ్రెస్ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షు రాలు సునీతా రావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని తీసుకున్నారు. రాబోవు రోజుల్లో పార్టీ పటిష్టతకు కృషి చేయడంతో పాటు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి చెందిన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా చిలుముల స్వప్న తన నియామకానికి సహకరించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు

# రుద్రంగిలో ప్రభుత్వ భూములను పరిరక్షించాలి

### బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలని బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు దేగావత్ తిరుపతి అన్నారు. ఆదివారం రుద్రంగి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 428/2, 428:3, 428/ 4 మూడు సర్వే నెంబర్లలోని ఎకరాం ముప్పై రెండు(192) గుంటలు గల ప్రభుత్వ భూమిలో రుద్రంగి మండల పంచాయతీ ఆఫీసర్, రుద్రంగి గ్రామ పంచాయతీ కార్యదర్శిలు రాజకీయ అండదండలతో ప్రైవేట్ వ్యక్తులకు ఇంటికి పర్మిషన్లు జారీ చేస్తూ డబ్బులు దండుకుంటూ ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం చేశారని గ్రామానికి చెందిన పిట్టల నరేష్ హైకోర్టులో పిల్ దాఖలు చేయగా, ఈ పిల్ను హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి హైకోర్టు జడ్జి రాజన్న సిరిసిల్ల జిల్లా డీపీఓను అట్టి భూమికి సంబంధించి సమగ్ర విచారణ చేపట్టి 15 రోజుల్లో రిపోర్టు ఫైల్ చేయవలిసిందిగా ఆదేశించడం జరిగిందన్నారు. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు గతంలో బస్టాండ్ ప్రాంతంలో ప్రభుత్వ భూమిలో రియల్ ఎస్టేట్ చేస్తున్నారని అబద్దపు ఆరోపణలు చేశారని, అప్పటి రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి ప్రభుత్వ భూములకు సంబంధించి హద్దులు వేసి నక్ష తీసి గ్రామ పంచాయతీ, ఎంపీడీఓ, తాసీల్దార్ కార్యలయంలో అందించడం జరిగిందన్నారు. ప్రైవేట్ భూములను ప్రభుత్వ భూములుగా చూపి నిరసనలు తెలిపిన అప్పటి నాయకులు ఇప్పుడు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయితే పట్టించుకోవడం లేదని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, అభివృద్ధి పేరిట ఎన్నో ఎండ్ల నుండి పట్టాకు ఉండి వ్యవసాయ చేసుకుంటున్న పేదలకు చెంది నభూమికి సంబంధించి సమగ్ర విచారణ చేపట్టి 15 రోజుల్లో రిపోర్టు ఫైల్ చేయవలిసిందిగా ఆదేశించడం జరిగిందన్నారు. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు గతంలో బస్టాండ్ ప్రాంతంలో ప్రభుత్వ భూమిలో రియల్ ఎస్టేట్ చేస్తున్నారని అబద్దపు ఆరోపణలు చేశారని, అప్పటి రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి ప్రభుత్వ భూములకు సంబంధించి హద్దులు వేసి నక్ష తీసి గ్రామ పంచాయతీ, ఎంపీడీఓ, తాసీల్దార్ కార్యలయంలో అందించడం జరిగిందన్నారు. ప్రైవేట్ భూములను ప్రభుత్వ భూములుగా చూపి నిరసనలు తెలిపిన అప్పటి నాయకులు ఇప్పుడు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయితే పట్టించుకోవడం లేదని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, అభివృద్ధి పేరిట ఎన్నో ఎండ్ల నుండి పట్టాకు ఉండి వ్యవసాయ చేసుకుంటున్న పేదలకు చెంది నభూములను సర్వే చేస్తున్న అధికారులకు గ్రామంలోని ప్రధాన రహదారి వెంబడి బస్టాండ్ ఏరియాలో విలువ గలు భూములు అన్యాక్రాంతం అయితే గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. గ్రామంలోని ప్రభుత్వ భూమిలో ఎలాంటి ప్రలోభాలకు తలొగ్గకుండా నాణ్యమైన సర్వే నిర్వహించి అక్రమ నిర్మాణాలను అరికట్టి వారిపై చర్యలు తీసుకునేంత వరకు రుద్రంగి ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, అభివృద్ధి కోసం ప్రభుత్వ భూమి అవసరం ఉన్నందున ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరువ తీసుకొని అక్రమ నిర్మాణాలను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్, నాయకులు గంగం మహేష్, మాడిశెట్టి ఆనందం, చెప్యా లగణేష్, ఉప్పులూటి గణేష్, దుబ్బ రవి, కొడగంటి శ్యామ్, గొళ్లెం నర్సింగ్, నరేష్, ఆకుల గంగాధర్, తర్రె గంగరెడ్డి, పెద్దులులతో పాటు పాల్గొన్నారు

# త్వరలోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు

- ఒక్క పాత్రికేయుడు వంద మందితో సమానం
- నా రాజకీయ జీవితంలో పాత్రికేయుల పాత్ర మరువలేనిది
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త.





త్వరలోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని 2వ బైపాస్ రోడ్డులో గల మహేదవ్ పంక్షన్ హాల్లో నిర్వహించిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టియుడబ్ల్యూజెహెచ్-143) కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల మహాసభలో రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. టియుడబ్ల్యూజెహెచ్-143 రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన లాయక్ పాషాను ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం మాట్లాడుతూ దేశంలోనే ఫోర్త్ ఎస్టేట్గా మీడియా రంగం ఉందని అన్నారు. పాత్రికేయులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటారని అన్నారు. ఆనాడు స్వతంత్ర ఉద్య మంలో, తెలంగాణ ఉద్యమంలో పాత్రికేయుల పాత్ర మరువలేనిదని అన్నారు. పాత్రికేయులు సమాజంలో అణిచివేతకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రజా పోరాటాలకు అండగా ఉంటూ నిజాలను నిర్భయంగా సమాజానికి అందిస్తున్నారని అన్నారు. పాత్రికేయులు ఒక్కొక్కరు 100 మందితో సమానమని అన్నారు. పాత్రికేయులతో 1987 నుంచి తనకు ప్రత్యేక అనుబంధం ఉందని అన్నారు. తన రాజకీయ జీవితంలో జీవితంలో పాత్రికేయుల పాత్ర మరువలేనిదని అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలవడంలో పాత్రికేయుల పాత్ర ప్రత్యేకమైందని అన్నారు. ఆ గెలుపులో భాగస్వామ్యమైన పాత్రికేయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పేద ప్రజలకు ఏదైనా ఇబ్బందులు తలెత్తితే కలం ద్వారా వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చేలా పని చేయాలని అన్నారు. తాను మాజీ ఎమ్మెల్యే పొరసత్వంపై పోరాటం చేసినప్పుడు పార్టీ నాయకులు, స్నేహితులు, శ్రేయోభిలాషులతోపాటు పాత్రి కేయులు మనోధైర్యాన్ని కల్పించారని అన్నారు. మీడియా మిత్రుల కష్టసుఖాల్లో పాల్పంచుకుంటూ వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు, త్వరలోనే అన్నదాన సత్రానికి భూమి పూజ చేయడం జరుగుతుందని తెలిపారు.

# వేములవాడ వార్త



## భవన నిర్మాణ కార్మిక సంఘం 3వ మహాసభ కరపత్రం ఆవిష్కరణ

ఫిబ్రవరి 21న వేములవాడలో జరగనున్న మహాసభ

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ గ్రామంలో ఆదివారం భవన నిర్మాణ,సుతారి సంగం కార్మికుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఈ నెల ఫిబ్రవరి 21 న వేములవాడ భవనంలో జరిగే భవన నిర్మాణ కార్మిక సంగం జిల్లా 3 వ మహాసభ కరపత్రం ఆవిష్కరించరూ. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ ఈ మహాసభను భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న సెంట్రింగ్,సుతారి,న్న ప్లబర్,ఎలక్ట్రీషియన్,పెయింటర్,మార్బుల్,అన్ని రకాల బిల్డింగ్ రంగ కార్మికులు ఈ మహాసభను జయప్రదం చేయాలని కోరారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను ఎత్తివేసి,4 కోడ్ లుగా విభజించి కార్మికుల పొట్టలు కొట్టిందని, తీళిళీ ప్రభుత్వం వచ్చిన తరువాత థంబ్ సిస్టం తీసుకువచ్చి కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని, థంబ్ సిస్టం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.55 ఏండ్లు నిండిన కార్మికులకు 5 వేల పెన్షన్ ఇవ్వాలని,సహజ మరణానికి 5 లక్షలు,ఆక్సిడెంట్ కు 10 లక్షలు,మ్యారేజ్ 1 లక్ష,డెలివరీ 50 వేలు కార్మికులకు అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో చీర్లవచ సుతారి సంగం అధ్యక్షులు మెతుకులచ్చయ్య,గుంటఅంజయ్య,మెతుకుమల్లేశం, రామస్వామి తదితరులు పాల్గొన్నారు

## రేషన్ కార్డులు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలం

- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్

చందుర్తి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయినప్పటికీ రేషన్ కార్డులు ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఆయన చందుర్తి మండల కేంద్రంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు చెప్పి తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి ప్రజా పాలన పేరుతో ప్రజలను మోసం చేస్తుందన్నారు, ప్రజలను మభ్యపెడుతూ రేషన్ కార్డులు ఇస్తామని అలాగే రైతు భరోసా ఇస్తామని రైతులకు రుణమాఫీ చేస్తామని ఏ ఒక్క హామీని అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు, మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వాని కి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు.

# రైతు శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### రైతు సంక్షేమ సంఘం మండలాధ్యక్షులు పెంటయ్య

చందుర్తి,ఫిబ్రవరి09: ప్రభాతవార్త:

చందుర్తి మండల కేంద్రంలో సోమవారం పురగిరి క్షత్రియ పెరిక కళ్యాణ మండపంలో నిర్వహించే రైతు శిక్షణ శిబిరాన్ని విజయవంతం చేయాలని మండల రైతు సంఘం అధ్యక్షులు,మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య అన్నారు,ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ నిపుణుల ఆధ్వర్యంలో ఆధునిక సాగు పద్ధతులు, అబలంబించాల్సిన విధానాలు, సేంద్రీయ వ్యవసాయం పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల రైతులు పాల్గొని వ్యవసాయ నిపుణుల సలహాలు, సూచనలు,పంటల మార్పిడి పద్ధతులపై నిర్వహించే ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో నాయకులు బాపురావు, లచ్చిరెడ్డి, రేషం రామస్వామి, తిరుపతి, భూమరాజ్, బొల్లు తిరుపతి , మర్రిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## 25కిలోల బియ్యం, నిత్యవసర సరుకుల అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఆమెరికాలో నివాసం ఉంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న కాసర్ల శరణ్య శ్రవణ్ రెడ్డి దంపతుల కూతురు కాసర్ల సాన్వి రెడ్డి 2వ జన్మదినం సందర్భంగా అమ్మమ్మ, తాతయ్య చింతిరెడ్డి లక్ష్మి కళ కొండాల్ రెడ్డి, మామయ్య అత్తమ్మ సందీప్ రెడ్డి ఐశ్వర్య దంపతులు జ్యోతి గాంధీ ఫౌండేషన్ నిర్వాహకుడు, సీనియర్ జర్నలిస్ట్ దయానంద్ గాంధీ ఆధ్వర్యంలో కిడ్నీ వ్యాధితో బాధ పడుతూ డయాలసిస్ చేయించుకుంటున్న గోదావరిఖని ప్రెస్‌క్లబ్ బాయ్ దస్తగిరికి ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్ ఆడిటోరియంలో 25 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్, సీనియర్ జర్నలిస్ట్ దయానంద్ గాంధీ మాట్లాడుతూ తమ మనుమరాలు జన్మదినం సందర్భంగా కిడ్నీ వ్యాధితో బాధ పడుతూ డయాలసిస్ చేయించుకుంటున్న ప్రెస్ క్లబ్ బాయ్‌కి నిత్యావసర సరకులు అందించడం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో మాటేటి శ్రీనివాస్, మందాటి మహేందర్ రెడ్డి తదితరులున్నారు.

## మనుగడ కోసం చిల్లర వ్యాఖ్యలు చేయడం మానుకోవాలి



గోదావరిఖని, ప్రభాతవార్త:

టిబిజికెఎస్ నేతలు మనుగడ కోసం ఐఎన్‌టియుసిపై చిల్లర వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు వడ్డేపల్లి దాస్, రీజనల్ జనరల్ సెక్రటరీ ఆరెపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ గడ్డం కృష్ణ అన్నారు. గోదావరిఖనిలోని జనక్ భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడి అభ్యర్థికి వ్యతిరేకంగా కూటమి ఏర్పాటు చేసి తిరిగింది మిర్యాల రాజిరెడ్డి కాదా అని ప్రశ్నించారు. రాజిరెడ్డి చందా డబ్బులు పంచుకొని గెజెలుకు వెళ్లి నిజం కదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నెల వ్యవధిలో అనేక ఏళ్లుగా సింగరేణిలో పెండిరగ్‌లో ఉన్న 3540 వయో పరిమితి పెంపు హామీని నెరవేర్చలేదా అని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులు లేరని చెప్పిన కెసిఆర్ భారత దేశంలోనే ఎక్కడ లేని విధంగా సింగరేణిలో ఉన్న 25 వేల కాంట్రాక్ట్ కార్మికులకి లాభాలలో నుండి 5వేలు ఇవ్వలేదా అని ప్రశ్నించారు. ప్రజా ప్రభుత్వం వచ్చాక పెండిరగ్ ఉద్యోగాల నియామకాలు, నైని బ్లాక్ నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభం, నూతన బొగ్గు గనులు ప్రారంభం, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం చేయటంతోపాటు అనేక సమస్యలు పరిష్కరించామని అన్నారు. త్వరలోనే ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు సంజీవ రెడ్డి నాయకత్వంలో సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ సింగరేణి కార్మికుల సొంత ఇంటి కలతో పాటు పెర్క్స్ మీద ఐటీ మాఫీ చేయించడం జరుగుతుందని, అంతే కాకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కోటి 25 లక్షల మందికి కనీస వేతనాలు పెంపు కోసం నిర్విరామంగా కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సదానందం, గుండేటి శ్రీనివాస్, పుట్ట రమేష్, పూసల తిరుపతి, సిరిపురం నరసయ్య, ఖాదర్ పాషా, గడ్డం వెంకటేశ్వర్లు, రమేష్, ముజిగిరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఎన్నిక

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనికి చెందిన బెందే నాగభూషణం గౌడ్ తెలంగాణ కన్స్యూమర్ ఫోరం జిల్లా అధ్యక్షునిగాఎన్నికయ్యారు. గోదావరిఖనిలో జరిగిన ప్రత్యేక సమావేశంలో తెలంగాణ కన్స్యూమర్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు అంబు రాథోడ్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా బెందే నాగభూషణం గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేణుగోపాల్ హాజరై నాగభూషణం గౌడ్‌ను ప్రతిపాదించారు. అదేవిధంగా జిల్లా కమిటీలో వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మేకల తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా రాజయ్య, కార్యదర్శిగా సంపత్, కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా తనను ఏకగ్రీవంగా ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షుడు రాథోడ్‌కు, రాష్ట్ర నాయకులకు నాగభూషణం గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ప్రజలలో ప్రశ్నించే తత్వం ఉండాలని, ఏ వస్తువు ఉన్న బిల్లు తీసుకోవాలని, కన్స్యూమర్‌కు అన్యాయం జరిగితే తాము బాసటగా ఉంటామని నాగభూషణం గౌడ్ అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు సరస్వతి, రవిచంద్ర తదితరులున్నారు.

## విలేకరుల ముసుగులో అక్రమ దందాలకు పాల్పడుతున్న వారిపై కేసు

**ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

విలేకరుల ముసుగులో అక్రమ దందాలకు పాల్పడుతున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్యాంపటేల్ తెలిపారు. గోదావరిఖని రాజన్నల కులానికి చెందిన మారుభేరస్వలు ఈ నెల 9న జక్కుల శ్రీధర్, మొగిలి అనిల్‌లు సంపుటం గ్రామంలో 6 ఎద్దులను కొనుగోలు చేసుకుని ఓ వ్యాన్‌లో పెద్దపల్లి పశువుల సంతకు అమ్ముకునేందుకు తీసుకొని వెళ్తుండగా, తెల్లవారుజామున అందాద 3:20 నిమిషాలకు ఎపి 36 ఎం 1166 నెంబర్ గల కారులో 7 గురు వ్యక్తులు చొప్పదండి జనార్ధన్, తుంగ రమేష్, మాసాని రమేష్, తోడేటి సంతోష్, జిల్లపల్లి పోచం, తగరం వెంకటేష్, దొబ్బల విష్ణు వేమనపల్లి వైన్స్ షాప్ దగ్గరలో పశువుల వ్యాన్‌ను అడ్డగించి, తాము విలేకరులమని, అందులో ఆవులు ఉన్నాయని, పరిమితికి మించి తీసుకపోతున్నారని, అందులో ఒకరు మూగజీవాల సేవా సంఘం జిల్లా అధ్యక్షుడనని, ఆ వ్యాన్‌లో ఉన్న ఫిర్యాదుని, మరో వ్యక్తిని వ్యాన్ సీజ్ చేయిస్తామని, గెజెలుకు పంపిస్తామని భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు డిమాండ్ చేయగా, వారు ఒప్పుకోకపోగా పోలీస్ వారికి సమాచారం ఇస్తున్నామని చెప్పి, మీరు బేరానికి ఇటువైపు వస్తే మీ సంగతి చూస్తామని బెదిరించడం జరిగిందని ఫిర్యాదు చేశారు. జనవరి 20, 2025న తెల్లవారు జామున మూడు గంటలకు ఫిర్యాది అన్న కొడుకు గాదె మహేష్ బర్లను కొనుక్కొని కల్లంపల్లి నుండి గోదావరిఖనికి వెళ్తుండగా, కల్లంపల్లి స్కూల్ దగ్గర వాహనాన్ని అడ్డగించి భజరంగ్‌దళ్, గో సంరక్షకులమని కొందరు, మరికొందరు విలేకరులమని 3 లక్షలు ఇవ్వమని, లేకుంటే కేసులు పెట్టిస్తామని, బెదిరించి డబ్బులు ఇవ్వకుంటే మీ సంగతి చూస్తామని కూడా బెదిరించడం జరిగిందని, వీరి బెదిరింపులకు భయపడి ఫిర్యాది 25వేల నగదు, మహేష్ తన ఫోన్ పే నెంబర్ నుండి అందులోనే ఉన్న తోడేటి సంతోష్ అనే వ్యక్తి ఫోన్ పే నెంబర్‌కి బలవంతంగా ఫోన్ పే ద్వారా డబ్బు బదిలీ చేయించుకున్నారని తెలిపారు. ఫిబ్రవరి 3న ఈ వ్యక్తులు మాస్కులు ధరించి ఫిర్యాదు బావమరిది ఆవుల ఐలయ్య దున్నపోతులు కల్లంపల్లిలో కొనుక్కొని వ్యాన్‌లో గోదావరిఖని తీసుక వెళ్తుండగా దస్నాపూర్ ఆశ్రమ పాఠశాల మూలమలుపు వద్ద ఆపి లక్ష రూపాయలు డిమాండ్ చేసి 15వేల నగదు తీసుకోవడం జరిగిందని, రాజన్నల కులానికి చెందిన వారిని విలేకరుల ముసుగులో భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు కాజేసారని, వారిపై చట్టపరమైన చర్య తీసుకోవాలని ఫిర్యాది కోరగాపై వారందరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వీరి ఆగడాలపై బాధితులు ఎవరైనా ఉంటే నిర్భయంగా నీల్వాయి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు.

# మంథని వార్త

## జిల్లాస్థాయి అబాకస్‌లో మెరిసిన శ్రేష్ఠ కిడ్స్ ప్లే స్కూల్ విద్యార్థినిలు

మంథని,ప్రభాతవార్త:




మంథని పట్టణానికి చెందిన శ్రేష్ఠ కిడ్స్ ప్లే స్కూల్ విద్యార్థిని శ్రీనిజకు జిల్లాస్థాయి అబాకస్ పోటీలలో మొదటి బహుమతి, ఒకటో తరగతి చదువుతున్న విద్యార్థిని హిమాన్సి తృతీయ బహుమతి సాధించారు. ఆదివారం కరీంనగర్ వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాల నిర్వహించిన రైసిల్ నాలెడ్జ్ ఎడ్యుకేషన్ సొల్యూషన్ ఆధ్వర్యంలో అబాకస్ వేదిక్ మ్యాథ్స్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ పోటీలలో శ్రేష్ఠ కిడ్స్ ప్లే స్కూల్ విద్యార్థినిలు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి బహుమతులు కైవసం చేసుకున్నారు. బహుమతులు సాధించిన విద్యార్థులను శ్రేష్ఠ కిడ్స్ ప్లే స్కూల్ కరస్పాండెంట్ సిరిపురం బిందు, ప్రిన్సిపాల్ వేల్పుల మోనిక ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.

## వార్త కథనానికి స్పందన

**-వైద్య అధికారున్ని మందలించిన కలెక్టర్, డిఎంహెచ్ఓ అన్న ప్రసన్న కుమారి**

మంథనిరూరల్ ప్రభాతవార్త:

రియల్ ఎస్టేట్ కార్యాలయమా ప్రభుత్వ ఆసుపత్రా అనే శీర్షికన వార్త దినపత్రికలో శనివారం ప్రచురితమైన కథనానికి జిల్లా అధికారులు స్పందించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రచారంపై వైద్యాధికారి సృజన్ ను జిల్లా కలెక్టర్ మందలించగా ఏఎన్ఎం ఆశ వర్కర్ల పొదుపు కోసం 15 నిమిషాలు టైం ఇచ్చాడని డిఎంహెచ్ఓ అన్న ప్రసన్న కుమారి తెలిపారు. కాగా ఇలాంటి సంఘటనలు మళ్లీ జరుగకుండా చూడాలని ఉన్నతాధికారులు వైద్యాధికారినీ ఆదేశించారు.

## జిల్లా స్థాయి అబాకస్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

జూలపల్లి,ప్రభాతవార్త:




రైసింగ్ నాలెడ్జ్ ఎడ్యుకేట్ సొల్యూషన్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున, నిర్వహించిన జిల్లా స్థాయి అబాకస్,వేదిక్ మ్యాథ్స్ పోటీలు కరీంనగర్ పట్టణంలో గల వివేకానంద డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చందా శ్రీనివాస్,వివేకానంద డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ హాజరయ్యారు.ఈ పోటీలో వివిధ పాఠశాలల నుండి 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ పోటీలలో జూలపల్లి మండలంలోని కాచాపూర్ గ్రామంలో గల శ్రీ సాయి వివేకానంద పాఠశాల విద్యార్థులైన సందనవేణి హర్షిత్,నారగోని భాగ్య శ్రీ జిల్లా స్థాయిలో రెండవ,మూడవ స్థానం సాధించారు.జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ గోనె పరశరాములు,రైసింగ్ నాలెడ్జ్ ఎడ్యుకేట్ యొక్క జిల్లా అసోసియేట్ పార్ట్నర్ శ్రీనివాస్,సిద్దార్థ బహుమతులు ఇచ్చి విద్యార్థులని అభినందించారు.

## మిత్రుల ఔదార్యం

చందుర్తి, ప్రభాతవార్త:

చందుర్తి మండలం జోగాపూర్ అనుబంధ గుడిపేట గ్రామానికి చెందిన గరుడ మహేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం 2000 2001 పదవ తరగతి మిత్రులు ఔదార్యాన్ని చాటారు.35 వేల నగదును మహేందర్ కుటుంబ సభ్యుల పై డిపాజిట్ చేసి బాసటగా నిలిచారు, ఈ కార్యక్రమంలో రవీందర్, మనోహర్, కిస్టస్వామి, శ్రీనివాస్, రమేష్,లోకోజు సతీష్,రాజు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పోచమ్మకు ఘనంగా చలి,ఏళి బోనాలు

**గ్రామాలలో పోచమ్మ ఆలయాల వద్ద ఉదయం నుండే భారులు తీరిన భక్తులు**

గొల్లపల్లి ప్రభాతవార్త:



గొల్లపల్లి మండల కేంద్రం తో పాటు మండలంలో ని వివిధ గ్రామాల లో చలికాలం చివర,ఎండాకాలం ప్రారంభం సందర్భంగా గ్రామ దేవత పోచమ్మకు గ్రామస్తులు ఉదయత్పూర్వం చలి బోనాలు, ఉదయం వెళి బోనాలు నైవేద్యంగా సమర్పించి చల్లంగా చూడు తల్లి అని వేడుకున్నారు. ప్రతి ఏటా నిర్వహించే బోనాల లో భాగంగా ఆదివారం రోజున మండలంలోని వివిధ గ్రామాలలో గ్రామ దేవత పోచమ్మకు చలి, వెళి బోనాలు సమర్పించి చల్లగా చూడు తల్లి అని మొక్కుకున్నారు చలి బోనమనగా చలికాలం చివరిలో ఎండాకాలం ప్రారంభంలో పోచమ్మ తల్లికి సమర్పించే బోనాలలో భాగంగా వాతావరణ మార్పులు సంభవిస్తున్న తరుణం లో ప్రజలను చల్లంగా చూడు తల్లి అని వేడుకుంటారు.ఇందులో భాగంగా ముందు రోజు రాత్రి తలస్నానం చేసి బెల్లంతో బోనం వండి మరుసటి రోజు సంధ్యోదయ వేళలో పోచమ్మ ఆలయానికి వెళ్లి అమ్మవారిని అలంకరించి నైవేద్యం సమర్పిం చారు. చలిబోనాన్ని పోచమ్మ సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది ఈ క్రమంలో ఆదివారం అధిక సంఖ్యలో మహిళలు ఆలయాలకు చలి బోనాలతో తరలివచ్చారు. ఉదయం ఏళి బోనం వండి అమ్మవారికి నైవేద్యంగా పెట్టి భక్తులు కుటుంబ సమేతంగా అమ్మవారి దర్శనం చేసుకున్నారు తమను చల్లగా కాపాడాలంటూ భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.. కోలాహలంగా మారిన పాఠశాల ఆవరణం

ఎండపల్లి, ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరి నిజ జీవితంలో మిత్రుల పాత్ర కీలకం ఆట పాట, చిలిపి చేష్టలు, కష్టం, సుఖం ఇలా ఏదైనా, మేమున్నామూ అంటూ ధైర్యం చెప్పే ఒక స్నేహం. ఆనందం, బాల్యం, జ్ఞాపకాలు, తలుచుకుంటూ ఒకసారి వయస్సు మరచి పోయి చిన్న పిల్లల కేరింతలతో మండలంలోని పాత గూడూరు లోని ఉన్నత పాఠశాల అవరణం కోలాహలంగా మారింది. ఈ ప్రాంగణంలో అడుగు పెడుతూనే హోదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పాత గూడూరు పాఠశాలలో 200102 విద్యా సంవత్స రంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కన్నుల పండుగా మారింది. కొన్ని సంవత్స రాల తర్వాత ఎక్కడెక్కడికో వెళ్ళిన వారు కొందరు, ఎక్కడెక్కడో స్థిర పడిన వారు కొందరు, ఉద్యోగాల్లో కొందరు, సహదర్మచారిని లుగా కొందరు, తమ మిత్రులను కలవాలనే ఉద్దేశంతో ఆనాటి విద్యార్థులైన కొంత మంది విద్యార్థులకు ఆలోచన కలిగింది. ఈ సమ్మేళనంలో తమ గురువుల బోధనలు, నాటి చిలిపి చేష్టలను క్రమశిక్షణ పేరుతో గురువుల దండనలు తలుచుకుంటూ సాగిన ఉపాధ్యాయులు ,పూర్వ విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. విచ్చేసిన ఆ తొలుత ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్,గురువులు ధర్మారావు, భద్రయ్య, రాజిరెడ్డి, మూర్తి, అంజయ్య, రాజేశ్వర్, చారి,అలాగే ఆ విద్యా సంవత్స రం చివరి ప్రధానోపాధ్యాయులు ఆనందరావు లను,పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించుకున్నారు,ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# నృసింహాలయాన్ని దర్శించుకోవడం సంతోషంగా ఉంది

**ఎల్ ఐ సి జోనల్ మేనేజర్ పునీత్ కుమార్**

ధర్మపురి ప్రభాతవార్త:

ధర్మపురి ఒక పుణ్యక్షేత్రమని, క్షేత్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని దర్శించు కోవడం సంతోషంగా ఉందని లైఫ్ ఇన్సూ రెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ అన్నారు. ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయాన్ని ఎల్ఐసి అధికారులతో కలిసి శనివారం ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు వేద పండితులు , అర్చకులు దేవాలయంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. దర్శనం అనంతరం జోనల్ మేనేజర్ మాట్లాడుతూ సేవా రంగమైన ఎల్ఐసి సంస్థలో విధులు నిర్వహించడం అదృష్టంగా భావిస్తు న్నానని , లైఫ్ ఇన్సూ రెన్స్ కార్పొరేషన్ సంస్థ ద్వారా చాలా సేవా కార్యక్రమాలు చేపడుతు న్నామని పేర్కొన్నారు. లైఫ్ ఇన్సూ రెన్స్ కార్పొరేషన్ సంస్థ ఇన్సూ రెన్స్ రంగంలో ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉందని, అలాంటి సంస్థలో పనిచేసే అవకాశం లభిం చిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట చీఫ్ ఇంజనీర్ ఆర్ ఎల్ ఎన్ స్వామి ,కరీంనగర్ ఎస్ డి ఎం ఎస్ వి ప్రసాద్ రావు , మార్కెటింగ్ మేనేజర్ ఎంఆర్కె శ్రీనివాస్ , జగిత్యాల బ్రాంచ్ మేనేజర్ బలరామకృష్ణ , ధర్మపురి, మంతెన బ్రాంచ్ మేనేజర్లు శుభాకర్ రావ్, ఇందారపు రాం కిషన్,ఏబీఎం శివరాం , డి ఓ శ్రీకర్ ,ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ ప్రవక్త ఆచరణ గొప్పది

గోదావరిఖని, ప్రభాతవార్త:

సమాజ హితాన్ని బోధించిన మహమ్మద్ ప్రవక్త ఆచరణ గొప్పదని, సమాజంలో ఐక్యత, శాంతి, సామరస్యం, సోదర భావాన్ని పెంపొందించేందుకు జామా మసీద్ హైలే అదిష్ మజీద్ కమిటీ పని చేస్తుందని ముస్లిం పెద్దలు అన్నారు. గోదావరిఖని అశోక్ నగర్‌లో గల జామా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం విజిట్ అవర్ మసీద్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ఇస్లాం, ముస్లింల పట్ల ఉన్న అపోహలను తొలగించేందుకు విజిట్ అవర్ మసీదు కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు. అనంతరం దళిత, బహుజన, అణగారిన వర్గాల కోసం పనిచేస్తున్న ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులను మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు, పెద్దపల్లి సెషన్ కోర్టు, ప్రభుత్వ న్యాయవాది మారే కిషోర్, సీనియర్ జర్నలిస్టు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేష్ బాబు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎండి.నవాబ్‌లకు వారు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జామా మసీదు హైలే అదిత్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ రాహు, ముస్లిం పెద్దలు అబ్దుల్లా జావేద్ ఎస్‌కె.ఫారూఖ్, అబ్దుల్ అదీ ఫయాజ్ హకీమ్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.



# ధర్మపురి వార్త

# చర్లపల్లిలో బిజెపి శ్రేణుల విజయోత్సాహం

## -అంబరాన్ని తాకిన సంబరం


ఎండపల్లి ,ప్రభాత వార్త:



డిల్లీలో భారతీయ జనతా పార్టీ విజయ కేతనం ఎగురవేసిన సందర్భంగా బీజేపీ పార్టీ సంబరాలు అంబరాన్ని తాకాయి,ఎండపల్లి మండలం చర్లపల్లి గ్రామంలో శనివారం రోజున బిజెపి గ్రామ శాఖ అధ్వర్యంలో బాణసంచాలు పేల్చి స్వీట్లు పంచి విజయోత్సవ సంబరాలు చేయడం జరిగింది ఈ సందర్భంగా బీజేపీ నాయకులు సిగిరి ఆనంద్ మాట్లాడుతూ, భారత ప్రధాని మోడి సంక్షేమ అభివృద్ధి చూసి బిజెపి కి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు భారత దేశం మొత్తం కమలం వికసిస్తుంది రానున్న రోజుల్లో తెలంగాణ లో కూడా భారతీయ జనతా పార్టీ అధికారం లోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు ,ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అద్యక్షుడు జెల్ల శ్రీనివాస్, బూతు అద్యక్షుడు ముల్కాల రవికిరణ్,అగండ్ల,తిరుపతి, బండి రవి,దండిగం రవి,ఉప్పులేటి నగేష్,అరెల్లి అంజి,తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

ఎండపల్లి ప్రభాతవార్త:



మండలంలో పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు, అందులో భాగంగా మండలంలోని రాజారాంపల్లి గ్రామానికి చెందిన నేరెల్ల నారాయణ,జక్కుల మల్లయ్య, అనారోగ్యం తో మృతి చెందగా,అలాగే ఎండపల్లి మండల కేంద్రానికి చెందిన రోడ్డు ప్రమాదంలో చీకటి వెంకటేష్ మరణించిన విషయం విధితమే,కాగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు మాజీ మంత్రి వెంట పార్టీ అధ్యక్షుడు, సింహాచలం జగన్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏలేటి కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు గాజుల మల్లేశం, జానీ, పరందాములు, రాజయ్య, పడిదం వెంకటేష్, నారాయణ పోడేటి సత్యం తదితరులు ఉన్నారు.

# సగర సంఘం అధ్యక్షునిగా రాజయ్య

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం కొత్తపల్లి గ్రామ సగర సంగం అధ్యక్షునిగా గుంటి రాజయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఆ గ్రామంలో సగర కులస్తులంతా సమావేశమై గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి గా కుర్మిండ్ల దేవేందర్, కోశాధికారిగా గంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా బొడిపెల్లి తిరుపతి, ఇతర సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట రాజు, జిల్లా కోశాధికారి కుమార స్వామి లు అభినందించారు.

# కాళేశ్వరం దేవాలయంలో మహాకుంభాభిషేకంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు

మంథని ప్రభాతవార్త:





కాళేశ్వర శ్రీ ముక్తేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీ శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన మహా కుంభాభిషేక కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్ గౌడ్ పాల్గొన్నారు. కాళేశ్వర శ్రీ ముక్తేశ్వర స్వామి దేవాలయంలో మహా కుంభాభిషేక మహోత్సవం అద్భుతమైన భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహించారు..శ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ మహా కుంభాభిషేకంలో వేద మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తజనం ఈ వేడుకల్లో పాల్గొని భక్తి పారవశ్యంతో స్వామివారిని దర్శించుకున్నారు. మంగళ వాద్యాలతో ఆలయం అంతటా భక్తి కోలాహలంగా మారింది. ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ మహా పుణ్య కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఆలయ అర్చకులు, అధికారులు, భక్త సముదాయం, సేవాదారులు అందరికీ దేవాదాయ శాఖ పక్షాన అధికారులు కృతజ్ఞతలు తెలియజేస్తూ, స్వామివారి కృప ఎల్లప్పుడూ భక్తులపై ఉండాలని రాష్ట్ర మంత్రులు ఆకాంక్షించారు.. ఈ మహా కుంభాభిషేకం కార్యక్రమ లో. భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే తదితర అధికారులు పాల్గొన్నారు. వేదమంత్ర ఘోషతో, భక్తుల ఉత్సాహభరిత సహకారంతో ఈ మహోత్సవం విశేషమైన భక్తిశ్రద్ధలతో సాగుతోంది.

# పట్టభద్రులకు, ప్రభుత్వానికి వారధిగా ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి

## మెజార్టీతో నరేందర్ రెడ్డి మండలికి వెళ్ళడం ఖాయం

**- వి. ప్రణవ్**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వూట్కూరి నరేందర్ రెడ్డి భారీ మెజార్టీతో మండలికి వెళ్లడం ఖాయమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన ఆత్మీయ సమ్మేళనం సభకు ఆయన ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి తో పాటు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ పట్టభద్రులు ఓటును వృధా చేసుకోవద్దని, ఓటు వేసేటప్పుడు జాగ్రత్తగా వేయాలని సూచించారు. హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా 13 వేల పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎన్ఎస్ యుఐ, యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ అనుబంధ సంఘాలు పనిచేసి హుజురాబాద్ నుండి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని కోరారు. 42 నియోజకవర్గాలకంటే హుజురాబాద్ నుండే అధిక మెజార్టీ వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. మండలికి వెళ్లిన తదుపరి హుజురాబాద్ నియోజకవర్గానికి విద్యారంగంపై తగిన నిధులు కేటాయించాలని కోరారు. విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అధిక ప్రాధాన్యత ఇచ్చిందని, దాంట్లో భాగంగానే ఏడాది కాలంలోనే 55,000 మందికి నియామక పత్రాలను అందజేశామని తెలిపారు. 54 ఏళ్ల వయసులో 54 విద్యాసంస్థలను నెలకొల్పడం ద్వారా విద్యారంగం పట్ల నరేందర్ రెడ్డికి ఉన్న శ్రద్ధ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చని తెలిపారు.

## - విద్యారంగ సమస్యలపై కృషి చేస్తా

**- నరేందర్ రెడ్డి**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి కోరారు. ఎన్నో ఏళ్లుగా విద్యారంగంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని, లైబ్రరీల విషయంలో ప్రణాళికతో ముందుకు వెళ్తానని అన్నారు. హుజురాబాద్ లైబ్రరీకి 70,000 తో షెడ్డు వేయడం జరిగిందని, 12 సంవత్సరాలుగా గురుకులాల్లో జరగని బదిలీలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జరిగాయని, ఇది రేవంత్ రెడ్డి పనితీరుకు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యూనివర్సిటీలకు తగినన్ని నిధులు కేటాయించడంతో పాటు విద్యా వ్యవస్థను చక్కదిద్దుతున్నారని అన్నారు. ఈనెల



27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత గుర్తు ఒకటో నెంబర్ పై వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సత్య ప్రసన్న రెడ్డి, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరి రాజేశ్వరి - స్వామిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సుగుణాకర్ రెడ్డి, ఆంజనేయ స్వామి, హనుమాన్ దేవస్థాన చైర్మన్ కొలిపాక శంకర్, హుజురాబాద్ మండల అధ్యక్షుడు కిరణ్ కుమార్, హుజురాబాద్ పట్టణ, మండల మహిళా అధ్యక్షురాలు పుష్పలత, రాధ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాహుల్, సోషల్ మీడియా ఇంచార్జి రాజు, సొల్లు బాబు, లావణ్య, లక్ష్మరెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోస్కుల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ సభ్యులు దండ శోభ - విక్రమ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాజేంద్ర ప్రసాద్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మైనారిటీ నాయకులు ఉస్మాన్ పాష, వివిధ విద్యాసంస్థల ప్రిన్సిపల్ లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల్లో నృత్య ప్రదర్శన

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా కేంద్రంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగు తున్నాయి.అందులో భాగంగా ప్రతి రోజూ ప్రత్యేక పూజలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శనివారం జరిగిన సాంస్కృతిక కార్య క్రమాల్లో భాగంగా చెలుకల సమీక్ష రెడ్డి చేసిన నృత్యం అందరినీ ఆకట్టు కుంది.. సమీక్షకు పలువురు అభినం దనలు తెలియ జేశారు.భవిష్యత్తులో నృత్య ప్రదర్శనలో రాణించాలని ఆకాక్షించారు..ఈ కార్యక్రమంలో శ్రీవెం టేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసిన మాజీ మంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



టీఆర్ఎస్ భవన్ లో జరిగిన బీసీ రిజర్వేషన్‌ల కొరకు జరిగిన సమావేశం లో పాల్గొన్న మాజీ మంత్రి రాజేశం గౌడ్ తదనంతరం తెలంగాణ భవన్‌లో బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు కి పెండ్లి పత్రిక అందచేసిన మాజీ మంత్రి రాజేశంగౌడ్ హైదరాబాద్ ఏ యస్ రావునగర్‌లో జరిగే తన కొబ్రదర్ దేవెగౌడ కుమారుని వివాహం రావల సిందిగా మాజీ మంత్రి రాజేశం గౌడ్ బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట కె టి రామారావు గారిని ఆహ్వానించినారు.

# అద్రి హాస్పిటల్లో ఫ్రీ మెగా హెల్త్ క్యాంప్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్నణ లోనీ అద్రి హాస్పిటల్లో (పాత మేయో ఆసుపత్రి ) లో పట్టణ కెమిస్ట్ డ్రగిస్ట్ అసోసియేషన్ ఆద్వర్యం లో ఫ్రీ మెగా హెల్త్ క్యాంప్ ఆదివారం నిర్వహించారు. హెల్త్ క్యాంప్ లో సేవలు అందించిన వైద్యులను, సిబ్బంది నీ జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఔషధ నియంత్రణ అధికారి ఉపేందర్,సన్ షైన్ హాస్పిటల్స్ కరీంనగర్ సీఈవో తాటిపాముల సురేష్..కుమార్, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్, అసోసియేషన్ అధ్యక్షుడు గాలి పల్లి నరసయ్య,ప్రధాన కార్య దర్శి పాల్తేపు శంకర్,కోశాధికారి వడ్లకొండ రవీందర్, మరియు ఇందులో పాల్గొన్న డాక్టర్లు డాక్టర్ వినోద్, డాక్టర్ రాజేష్, డాక్టర్ దీపక్, డాక్టర్ విశాల్,డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ గడ్డం నరేష్,డాక్టర్ రఘు, భోగ సజన్, డాక్టర్ సజల ఎంఎస్, డాక్టర్ కోట శరణ్య, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీర్పూర్ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణోత్సవం

## -హాజరైన ఎమ్మెల్సీ కవిత, ఎల్.రమణ, మాజీ జెడ్పి చైర్పర్సన్ దావ వసంత

ప్రభాతవార్త బీర్పూర్:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని అతిపెద్ద పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రోజు స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా ఘనంగా జరిగింది. కళ్యాణ మండపం నందు వేద పండితుల మంత్రోచ్చారణలతో శ్రీ లక్ష్మీనరసింహస్వామి, లక్ష్మీ సమేత కళ్యాణ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఆలయ అధికారి స్వామివార్లకు డీఎస్పీ రఘు చందన్ పట్టు వస్త్రాలను సమర్పించారు. స్వామివారి కల్యాణోత్సవానికి అలంకరణ కోసం శ్రీకృష్ణ ఫౌండేషన్ తరపున ఓగుల అజయ్ ఒక లక్ష 35 వేల రూపాయలు విరాళంగా అందజేశారు.బ్రహ్మోత్సవ వేడుకలలో భాగంగా ఆదివారం జరిగిన కళ్యాణోత్సవ వేడుకలలో కళ్యాణోత్సవం జరుగుతుందంత సేపు భక్త జనం మమేకమై తిలకించి పులకించిపోయారు. వేద పండితులు ప్రధాన అర్చకులు సంతోషాచార్యులు, చిన్న సంతోష్ ఆచార్యులు, మధు కుమార్ ఆచార్యులు, సంజయ్ కుమారా ఆచార్యులు స్వామి వార్ల పెళ్లి వేడుకలను శాస్త్రోక్తంగా , జీలకర్ర బెల్లం, తాళితంతు,ముత్యాల తలంబ్రాలు, కార్యక్రమాలను సంప్రదాయ పద్ధతిలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ తుంగూరు నివాస బీర్పూర్ లక్ష్మీనరసింహస్వామి గోవిందా గోవిందా అంటూ లక్ష్మీ నరసింహ స్వామి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారు మోగింది.భక్తులు మొక్కలను పెట్టుకొని కళ్యాణం తనివితీరా చూసి ఆనందించి దైవ దర్శనం చేసుకుని పిల్లాపాపల బొడ్డు బోధలు చల్లగా ఉండాలని కోరుకున్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఎల్ రమణ లో సాయంత్రం సమయంలో స్వామివారిని దర్శించుకుని పూజ కార్యక్రమాలు నిర్వహించారు.కళ్యాణోత్సవం కు విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం బీర్పూర్ ఎస్సై కుమారస్వామి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ అధికారులు ఈవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో తగు చర్యలు చేపట్టారు. బీర్పూర్ మండలం మాజీ ప్రజాప్రతినిధులు సింగిల్ విండో చైర్మన్ ముప్పాల రామచంద్రరావు, మాజీ జెడ్పిటిసి రమణ , మాజీ ఎంపీపీ రమేష్, ఆలయ మాజీ చైర్మన్ సుమన్, స్రామాట్, మాజీ సర్పంచులు బనక శంకర్, రాజేశం,బీర్పూర్ మాజీ సర్పంచ్ శిల్పా రమేష్ , బిజెపి మండల అధ్యక్షులు ఆడెపు నరసయ్య, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు బండారి రవి, మరియు ప్రముఖులు నాయకులు వివిధ గ్రామాల ప్రజలు యువకులు పెద్ద సంఖ్యలో



